అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శనివారం 11 ఫిబ్రవరి 2023



ఏఐటీయూసీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరిలో ఏఐటీయూసీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆటో రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ పిలుపులో భాగంగా పోలీసులు ముందస్తుగానాయకులను అరెస్ట్ చేసి భువనగిరి రూరల్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులైన ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని, ఆకాశాన్నంటిన పెట్రోల్, డీజిల్, గ్యాస్,నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని,డిమాండ్‌చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఇమ్రాన్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు బండి రమేష్, ఎండి.చాంద్ ఉన్నారు.

పాఠశాల గది శంకుస్థాపన

నవ తెలంగాణ- తుర్కపల్లి

మండలంలోని ఇబ్రాహింపురం గ్రామంలో, ఎంపీటీసీ నిధులద్వారా మంజూరైన 5లక్షల రూపాయలతో ప్రాథమిక పాఠశాల అదనపు గది నిర్మాణానికి జెడ్పి వైస్ చైర్మెన్ బీకు నాయక్,ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్,ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి,నరేందర్ రెడ్డి, కొమిరిశెట్టి నర్సింహులు,సర్పంచ్ మహేందర్,వాసాలమర్రి ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్,నాంసాని సత్యన్నారాయణ,వార్డు మెంబర్ సీస భరత్ గౌడ్,సూపరెండేంట్ ఇన్నారెడ్డి,ఏయి తులసి కృష్ణ,,తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతు కుదేలు

తగ్గిన దిగుబడులు...ఇండ్ల లోనే పంట నిల్వలు

- ప్రారంభం కానీ సీసీఐ కేంద్రాలు..
- కొనుగోళ్లకు ఊసెత్తని ప్రభుత్వం



పత్తి రైతులు ఏటేటా అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారు. ఈ ఏడాదైనా అప్పులు తీరిపోతాయని గంపెడాశతో ఉన్న రైతులకు ప్రభుత్వం తీరు కారణంగా అప్పులు రెట్టింపు అయ్యే అవకాశం కనిపిస్తుంది. పత్తి రైతు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాడు. ఈ ఏడాది మరింత దారుణ పరిస్థితిలో కనిపిస్తున్నాయి. వర్షాభావ పరిస్థితుల వల్ల దిగుబడి పూర్తిగా తగ్గింది. పైగా మార్కెట్లో పత్తి పంట అమ్ముకునేందుకు ప్రభుత్వం సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో పంటను ఎక్కడ అమ్ముకోవాలో తెలియక పత్తి రైతులు తర్జన భర్జన పడుతున్నారు. గత ఏడాది కాస్తో కూస్తో పత్తి కొనుగోలు చేసిన ప్రభుత్వం ఈ ఏడాది దాని ఊసే ఎత్తడం లేదు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో పత్తిని అమ్ముకోలేక దిక్కుతోచని పరిస్థితిలో ఇండ్లలోనే పంటను నిల్వ చేసుకుంటున్నారు. దీంతో పెద్ద ఎత్తున పత్తి పంట ఇండ్లలో పేరుకుపోయాయి..



నవతెలంగాణ -మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారు 9.40 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ధర పెరుగుతుందని ఆశతో రైతులు ప్రతిని ఇండ్లలోనే నిల్వ చేసుకుంటున్నారు. ఫిబ్రవరి రెండో వారం ప్రారంభమైనప్పటికీ నేటికీ మార్కెట్లో పత్తి కొనుగోలు చేసే వారు కనిపించడం లేదు. ఒకపక్క ప్రభుత్వం కొనుగోలు చేయక.... మరోపక్క బహిరంగ మార్కెట్లో పత్తికి సరైన ధర రాకపోవడంతో పంటలను ఇండ్లలోనే నిల్వ చేసుకుంటున్నారు సరైన ధరతో ఎవరైనా కొనుగోలు చేస్తారని ఆశతో పత్తి రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ ఇప్పటికైనా స్పందించి పత్తి క్వింటాల్‌కు రూ.12వేలు ప్రకటించి కొనుగోళ్ల చేసేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారు 9.40 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 6.40 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో 2.25 లక్షల ఎకరాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 75 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. నల్లగొండ జిల్లాలో సుమారు 50లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి రావాల్సి ఉండగా ప్రకృతివైపరిత్యాల వల్ల 20వేల-25వేల క్వింటాళ్లకు దిగిబడి తగ్గిపోయింది. గతేడాది ఖరీఫ్‌లో పత్తి దిగుబడి అంతగా రాలేదు. ఈ ఏడాది వరుస వర్షాలతో దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. ప్రస్తుత సీజన్లో ఎకరాకు 10 నుంచి 12 గంటల పత్తి దిగుబడి వస్తుందని రైతులు ఆశించగా నాలుగు నుంచి ఐదు క్వింటాల లోపు మాత్రమే దిగుబడి వచ్చింది. పత్తి సాగుకు ఒక్కో ఎకరాకు తక్కువలో తక్కువ 50 వేలకు పైగా ఖర్చు అవుతుందని రైతులు తెలుపుతున్నారు. కానీ ఈ ఏడాది దిగుబడి విషయానికొస్తే సగటున ఐదు క్వింటాల్కు మించలేదని రైతులు చెబుతున్నారు.

2022- 23 పత్తి సీజన్ కు సంబంధించి పత్తి రైతాంగం పై భారీగా భారం పడింది విత్తనాలతో పాటు కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరగడంతో అదనపు భారం పడింది. ఎకరాకు రెండు ప్యాకెట్లు విత్తనాలు విత్తేవారు. ఒక్కో ప్యాకెట్ ధర గత ధర కంటే 43 రూపాయలు పెరగటం వలన రైతులపై అదనపు భారం పడింది. ఉమ్మడి జిల్లాలో తొమ్మిది లక్షల ఎకరాలకు 18 లక్షల ప్యాకెట్లు అవసరమవుతుండగా పెరిగిన ధరల ప్రకారం రైతులపై ఏడు కోట్ల 74 లక్షల అదనపు భారం పడింది. ప్రతి రైతు సగటున ఎకరాకు ఒక బస్తా డిఏపి, రెండు బస్తాలు కాంప్లెక్స్ ఎరువులు వినియోగిస్తారు. డీఏపీ బస్తా వంద రూపాయలు కాంప్లెక్స్ ఎరువులపై బస్తాకు 300 రూపాయలు పెరగడంతో రైతులపై సుమారు 27 కోట్ల భారం పడింది. పొటాటో ధర కూడా పెరగడం కారణంగా ఆ భారం కూడా రైతుపై పడింది. పైగా పెరిగిన కూలి రేట్లు, డీజిల్ ధరలు పెరుగుదలతో పెరిగిన దున్నకం రేట్లు తోడవ్వడంతో పత్తిని కొనుగోలు చేయకపోవడంతో రైతులకు నష్టాలు పెరిగిపోయాయి.

ప్రారంభం కానీ సిసిఐ.... బహిరంగ మార్కెట్లో కొనుగోలు కరువు

పత్తి రైతులు పరిస్థితి ఆడ కత్తెరలో పోక చెక్కలా మారిపోయింది. గత రెండు సీజన్లుగా ప్రభుత్వం మద్దతు ధర కంటే బహిరంగ మార్కెట్లో పత్తి ధర ఎక్కువగా వచ్చింది. దీంతో సీసీఐ కొనుగోలు కేంద్రాల కంటే బహిరంగ మార్కెట్లోనే రైతులు పత్తి అమ్ముతూ వచ్చారు. అదేవిధంగా ఈసారి ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలుకు 6,380 నిర్ణయించింది. బహిరంగ మార్కెట్లో కింటాల్‌కు రూ.9000కు పైగా ధర పలుకుతుండడంతో సీసీఐ కొనుగోలు చేపట్టలేదు. గతంలో ఉమ్మడి జిల్లాలోని 26 జిన్నింగ్ మిల్లులో సీసీఐ కొనుగోళ్ల నిర్వహించింది. ఈ సీజన్లో దిగుబడి తక్కువగా ఉండటం, బహిరంగ మార్కెట్లో ధర అధికంగా ఉండడంతో సీసీఐ కొనుగోలు ప్రారంభించలేదు. ఇదే అదునుగా దళారులు బహిరంగ మార్కెట్లో ధరను 7వేలకు తగ్గించేశారు. నిజానికి ధర పెరుగుతుందని ఆశతో రైతులు పత్తిని ఇండ్లలోనే నిల్వ చేసుకున్నారు. కానీ ఫిబ్రవరి రెండో వారం ముగిస్తున్నా కొనుగోలు లేకపోవడంతో పత్తి ఇండ్లలోనే నిల్వ పేరుకుపోయాయి. ఒకవైపు ప్రభుత్వం కొనుగోలు చేయక మరోవైపు బహిరంగ మార్కెట్లో ధర లేక పోవడంతో పత్తిని అమ్ముకునేందుకు రైతు ఎదురుచూపూలు చూస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పత్తి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

పత్తి క్వింటాకు రూ.12వేలివ్వాలి

చాపల శ్రీకాంత్ యాదవ్ (లెంకలపల్లి), మర్రిగూడ



నేను పది ఎకరాలలో పత్తి సాగు చేశాను. వర్షాల ప్రభావంతో గత సంవత్సరం కంటే ఈ ఏడాది దిగుబడి శాతం తగ్గింది. దానికి తోడు పెట్టుబడి ఖర్చులు కూడా విపరీతంగా వస్తున్నాయి. ప్రభుత్వం క్వింటా పత్తి పదివేలుగా నిర్దిష్టమైన ధరను నిర్ణయించి కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకోవాలి.

క్వింటాలుకు 12,000 మద్దతు ధర ప్రకటించాలి

వీరపల్లి వెంకటేశ్వర్లు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

పత్తి పంటకు క్వింటాల్కు 12 వేల రూపాయల మద్దతు ధర ఇవ్వాలి. ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాల కారణంగా పత్తి పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. పైగా పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. క్వింటాలుకు 12 వేల రూపాయలు మద్దతు ఇస్తే తప్ప రైతులకు పెట్టుబడులు వెళ్లే పరిస్థితి లేదు. అందుకే ప్రభుత్వం గంటలు 12 వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించాలి. కౌలు రైతులను కూడా ఆదుకోవాలి. రైతుల వద్ద ఉన్న పత్తి మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి అందుకుగాను వెంటనే సిసిఐ కేంద్రాలు ప్రారంభించాలి.

ఎక్కువ ధర కోసం రైతులు ఎదురుచూస్తున్నారు

మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీకాంత్

జిల్లాలో పత్తి సాగు జరిగినప్పటికీ ఆశించిన మెరుగు దిగుబడి రాలేదు. పైగా పెట్టుబడి ఖర్చులు కూడా పెరిగాయి. గత సంవత్సరం పత్తి కింటాలుకు 9000 పైకి చిలుకు ధర పలికింది. ఇప్పుడు 7000 రూపాయలు మాత్రమే ధర వస్తుంది. ప్రభుత్వం 6,380 మద్దతు ధర ప్రకటించింది. బహిరంగ మార్కెట్ కంటే మద్దతు ధర తక్కువగా ఉండడం వల్ల సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. ధర తక్కువగా వస్తున్నాడంవల్ల రైతులు పత్తిని విక్రయించడం లేదు. పెట్టిన పెట్టుబడులు వెళ్లాలని గతంలో మాదిరిగా ధర పలకాలని రైతులు ఎదురుచూస్తున్నారు.

మార్చి 1,2,3న గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు



•విలేకరుల సమావేశంలో జూలకంటి వెల్లడి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మార్చి 1,2,3 తేదీలలో నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడలో గిరిజన సంఘ రాష్ట్ర మూడో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ గిరిజన సంఘం ఆహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీ రామ్ నాయక్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎన్ఎస్పీ అతిథి గృహంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ మహాసభలకు గౌరవ అధ్యక్షులుగా మంత్రి జగదీశ్‌రెడ్డి ఉన్నారని చెప్పారు. ఈ మహాసభలో మొదటి రోజైన మార్చి ఒకటో తేదీన మధ్యాహ్నం 12 గంటలకు మహా ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు మాజీ ఎంపీ, ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్ హాజరవుతున్నట్లు తెలిపారు. రెండు, మూడో తేదీల్లో ప్రతినిధుల మహాసభ జరుగుతుందని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1000 మంది ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై గిరిజన సంఘం నిరంతరం పోరాటాలు చేస్తుందని, పాలకుల వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు ఉద్యమాలు చేస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు వెంటనే హక్కు పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. పోడు భూముల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలన్నారు. గిరిజన సంఘం పోరాట ఫలితంగా గిరిజన రిజర్వేషన్ ఆరు నుంచి 10శాతం పెరిగిందని పెంచిన రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని కోరారు. గిరిజన తండాల అభివృద్ధికి కోటి రూపాయల నిధులు వెంటనే మంజూరు చేయాలన్నారు. బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, గిరిజన బంధును వెంటనే ఇవ్వాలని కోరారు. ఉచిత విద్య వైద్యం అందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే అర్హులకు అందించాలని సూచించారు. ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన యూనివర్సిటీని మంజూరు చేయాలని, బయ్యారం ఉక్కు పరిశ్రమల ఏర్పాటు చేయాలని కోరారు. అడవులను కార్పొరేట్లకు అప్పచెప్పే ఆలోచనలు విరమించుకోవాలన్నారు. గిరిజనుల సమస్యలపై ఈ మహాసభలో సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు పోరాట కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. అనంతరం మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దిరావత్ రవినాయక్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మూడవత్ రవినాయక్, కొర్ర శంకర్‌నాయక్, జిల్లా నాయకులు వినోద్‌నాయక్, దేశి రామ్‌నాయక్, పాపా నాయక్, నరేష్‌నాయక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - రాజాపేట

పట్టణ కేంద్రానికి చెందిన బిర్రు సుశీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ ప్రొప్రైటర్ కేదారి తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో బిర్రు లవన్, నర్సింలు, శ్రీను, రమేష్, నాని, అవినాష్, ప్రశాంత్, ప్రవీణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు శారీరక, మానసికోల్లాసానికి దోహదం



నవతెలంగాణ-గుండాల

క్రీడలు శారీరక , మానసికోల్లాసానికి ఎంతో దోహద పడతాయని టెస్కాబ్ వైస్ చైర్మన్,ఉమ్మడి నల్లగొండ డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం సుద్దాల గ్రామంలో మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రోత్సాహించాలన్నారు. అనంతరం యువకులకు క్రీడా దుస్తులు పంపిణీచేశారు. మొగిలిపాక రవి ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడా సామగ్రిని అందజేశారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్ కుమార్,సర్పంచ్ గూడ ఉపేంద్ర రవీందర్,జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండీ ఖలీల్,వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి గౌడ్,ఎస్ఐ డి యాకన్న,ఎంపీటీసీ పాయిలి కవిత,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు దార సైదులు నాయకులు సంగి వేణుగోపాల్,మొగులాల్, తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రతో ప్రభుత్వం దిగి రావాలి

నవతెలంగాణ-చివ్వెంల

గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పంచాయితీ పాదయాత్ర పేరుతో ఈ నెల 12 నుండి 28వ తేది వరకు గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పాలడుగు భాస్కర్ పాదయాత్ర చేస్తున్నారని ఈయాత్రతో ప్రభుత్వం దిగి రావాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు తెలిపారు.శుక్రవారం మండలకేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికుల చేత పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈయాత్ర జనగామ జిల్లా పాలకుర్తి గ్రామం నుండి ప్రారంభించి హైదరాబాద్‌న ఈ నెల 28 న ఇందిరా పార్క్ వద్ద బారీ బహిరంగ సభతో ముగుస్తుందన్నారు. గ్రామస్థాయిలో అతితక్కువ వేతనానికి అతిహీనమైన పని చేసే గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల తెలంగాణ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని అయన ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ పోరాట ఫలితంగా పెంచిన 8500 రూపాయల వేతనం ఇచ్చినట్లే ఇచ్చి కార్మికులకు గొడ్డలి పెట్టుగా ఉన్న మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చిందని తెలిపారు.దీంతో ఓకే కార్మికుడు అన్ని పనులు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని వాపోయారు. సమయపాలన లేక ఆత్మగౌరవం చంపుకొని రాజకీయా వేధింపులు తట్టుకోలేక గ్రామ పంచాయతీ కార్మికులు కుటుంబం కోసం చావుకు తెగబడి పని చేస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీసవేతనం రూ.26 వేలుఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని,కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్మికులకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అర్హత కలిగిన వారందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్స్‌తో పాలడుగు భాస్కర్ సారథ్యంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గ్యారపాండు, ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడంట్ గణపతిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు తునికి మహేష్, వినోద్‌కుమార్ బృందంగా తెలంగాణ సాయుధ పోరాట యోధరాలు వీరనారి చిట్యాల అయిలమ్మ స్వగ్రామం పాలకుర్తి నుండి హైదరాబాద్ వరకు పాద యాత్ర కొనసాగి సభ జరుగుతుందన్నారు.ఈ యాత్రలో వేలాది మంది పాల్గొని 28 తేదిన ఇందిరాపార్కు సభలో వేలాది మంది గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ మండల నాయకులు రాంబాబు, వెంకయ్య, పుల్లమ్మ, గుర్వమ్మ పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శనివారం 11 ఫిబ్రవరి 2023



నేడు యూటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం

నవతెలంగాణ-నల్లగొండ

టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం ఈ నెల 11 శనివారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయం నల్లగొండలో నిర్వహించబడుతుందని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరవుతారని, హైదరాబాద్, రంగారెడ్డి,మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక, ప్రభుత్వం విడుదల చేసిన బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూలు, విద్యారంగ సమస్యల గురించి చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు నిర్ణయించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా, మండల నాయకులు సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నూతనంగా వచ్చిన తహసీల్దార్ సైదులును శుక్రవారం జనసేన పార్టీ నకిరేకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ చెరుకుపల్లి రామలింగయ్య సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పురం సుభాష్, జేరిపోతుల వీరేశం పాల్గొన్నారు.

ఎన్నాళ్లు-ఈ కష్టాలు..!

- చందాలు వేసుకుని వాగుపై తాత్కాలిక వంతెన ఏర్పాటు..
- వర్షాకాలంలో కొట్టుక పోయిన గూనలు
- ఉప ఎన్నికలో మంత్రి హామీ నెరవేరని వైనం

నవతెలంగాణ-పెద్దవూర



వాగుపై వంతెన నిర్మాణం విషయంలో ప్రజాప్రతినిధులు ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించడంతో.. రైతులే తమ సొంత ఖర్చులతో వంతెన నిర్మించుకున్నారు. వాగు దాటేందుకు ఎవరూ ఇబ్బందులు పడకూడదని రెండు లక్షల చందాలు పోగు చేసుకుని ఈ మంచి కార్యానికి కృషి చేశారు. పెద్దవూర మండలం చిన్నగూడెం వాగుపై వంతెన ఏర్పాటు చేసుకున్నారు. రైతులు ఉపఎన్నికల్లో మంత్రి జగదీశ్‌రెడ్డి పెద్దగూడెం ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే ఆరు నెలల్లో వాగుపై వంతెన ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికి రెండేండ్లు పూర్తయినా ఇప్పటికి కలగానే మిగిలింది. ఇన్నాళ్ళు ఎదురు చూసి అలసిన రైతులు ఎకరానికి 1000 చందాలు వేసుకొని రెండు లక్షలతో గత వేసవికాలంలో సొంత ఖర్చులతో వాగుపై తాత్కాలికంగా వంతెన... నిర్మించుకున్నారు. పెద్దగూడెం, చిన్నగూడెం రైతులు వాగు దాటడానికి నిత్యం రైతులు నానా అవస్థలు పడేవారు. వాగు అవతల 400ఎకరాలు రైతుల పొలాలు ఉన్నాయి. వారంతా వాగులో నుంచి నడుములోతుకుపైగా నీటిలో నడచుకుంటు వెళుతున్నారు. వర్షాకాలంలో రోజుల కొద్దీ వ్యవసాయ పనులకు రైతులు వేళ్ళని పరిస్థితి ఉంది. పెద్దగూడెం, చిన్నగూడెంలో దాదాపు 40 శాతం రైతుల పంట పొలాలు వాగు అవతలే ఉన్నాయి. వాగుదాటాలంటే నానా అవస్థలు పడుతున్నారు. రైతులు దాంతో ఏండ్లకొద్ది రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రైతులు పొలాల దగ్గరకు వెళ్లాలంటే వాగు దాటి పోవాల్సిందే. మగవాళ్ళు నడుము లోతు వరకు వస్తున్న నీటిలో నడుచుకుంటూ వెళుతున్నామని, ఎపుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతూ వెళుతున్నామని వాపోతున్నారు. ఇక మహిళలు పరిస్థితి మరీ దారుణంగా మారింది. నడుములోతు నీటిలో అష్టకష్టాలు పడుతూ నడచుకుంటూ వ్యవసాయ పనులకు వెళుతున్న పరిస్థితి నెలకొంది. ఎడ్లబండ్లు, మోటార్ వాహనాలు వాగు దాటాలంటే నరకప్రాయమే. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్ని మార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే వాళ్లే లేకపోవడంతో రెండు గ్రామాల రైతుల వ్యవసాయ పనులకు ఆటంకం కలుగుతుందని ఈ పరిస్థితిని ఉపఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చిన జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే ఆరునెలల్లో వాగుపై వంతెన నిర్మిస్తామని హామీకూడా ఇచ్చారని గ్రామ ప్రజలు తెలిపారు. హామీ ఇచ్చి రెండేళ్లు దాటినా ఇంతవరకు సమస్య అలాగే ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత వర్షాకాలంలో బారి వర్షాలు వచ్చి గూనలు కొట్టుక పోయాయి. మళ్ళీ 20 వేలు ఖర్చుచేసి కొట్టుక పోయిన గూనలు తెచ్చి మళ్ళీ ఏర్పాటు చేశారు. మళ్ళీ వర్షాకాలం వస్తే మరోసారి గూనలు కొట్టుకపోయే ప్రమాదం ఉందని, ఎన్నాళ్ళు ఈ కష్టాలు అనుభవించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగు అవతల ఐదుఎకరాల నుంచి 10 వరుకు ఉన్న రైతులు 70 మంది ఎకరం నుంచి రెండు ఎకరాలలోపు ఉన్నోళ్లు 330 మంది రైతులున్నారు. వీరంతా తమ పొలాలకు చందాలు వేసుకొని తాత్కాలిక కల్వర్టును ఏర్పాటు చేసుకున్నారు. అయితే గత 4 నెలల క్రితం పంచాయతీ రాజ్ డీఈ, ఏఈలు వాగును పరిశీలించి 2కోట్ల 80 లక్షలకు ఎస్టిమేషన్ వేశారు. వేసవిలో ఏర్పాట్లు చేస్తే రైతులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఇప్పటికయినా మళ్లీ వర్షాకాలం నాటికి వాగుపై వంతెన ఏర్పాట్లు చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

వాగులో నుంచి భయం భయంగా వెళ్లాల్సి వస్తుంది..

చెన్ను కోటిరెడ్డి (రైతు,చిన్నగూడెం)



వర్షాకాలంలో నడుముల లోతుకు పైగా నీళ్ల వస్తాయి భారీ వర్షము వస్తే పది రోజుల పాటు వ్యవసాయ పనులకు ఆటంకం కలుగుతుంది. నడుము లోతు నీళ్లలో వెళ్లాలంటే భయం భయంగా వేలుతున్నాము. ఎప్పుడు ఏమవుతుందోనని భయపడుతున్నాము. ఉప ఎన్నికలో జిల్లా మంత్రి ఆరు నెలల్లో వాగుపై వంతెన నిర్మిస్తామన్నారు. ఇప్పటికి రెండేళ్లు పూర్తయినా పట్టించుకునేవారు లేరు.

చందాలు వేసుకొని వంతెన ఏర్పటు చేసుకున్నాము..

పాశం కోటిరెడ్డి (రైతు,పెద్దగూడెం)



రెండు లక్షలు చందాలు వేసుకొని తాత్కాలిక వంతెన ఏర్పటు చేసుకున్నాం. మరో రెండు లక్షలతో వాగు అవతల పొలాల వరకు మట్టి రోడ్డు వేసుకున్నాం. వర్షాకాలంలో వర్షాలకు గూనలు కొట్టుక పోయాయి. 4 నెలల క్రితం 2 కోట్ల 80 లక్షలలకు ఎస్టిమేషన్ వేశారు. ఇంతవరకు అతీగతీ లేదు. మంత్రి ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు చేసి రైతులను ఆదుకోవాలి.

పరిశ్రమల కనీస వేతన జీవోలు సవరించాలి

- ఏప్రిల్ 5 చలో ఢిల్లీ
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ-నల్లగొండ



73 షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతన జీవోలు సవరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన సీఐటీయూ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల పోరాటం ద్వారా సాధించుకున్న చట్టాలను మార్పు చేసి తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఏప్రిల్ 5న నిర్వహించే చలో ఢిల్లీ జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మోడీ మతోన్మాద చర్యలతో కార్మిక వర్గంలో చీలికలు తెచ్చి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి బడా పారిశ్రామికవేత్తలకు కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నారన్నారు. దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్డ్ పరిశ్రమల కనీస వేతనాలజీవోలను సవరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు వలస కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఫిబ్రవరి నెలంతా ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తుందని తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 10 నుండి 17 వరకు పారిశ్రామిక రంగంలో ఉన్న అన్ని కంపెనీలను రైస్ కాటన్ మిల్లులలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై సర్వేలు నిర్వహించి 18, 19న సమీక్ష చేసి ప్రణాళికల రూపొందించనున్నట్టు తెలిపారు. వివిధ కంపెనీల దగ్గర కార్మికుల సమస్యలపై సంతకాల సేకరణ, సెమినార్లు సదస్సులు నిర్వహించి మార్చి 1న కార్మిక శాఖ కార్యాలయం ముందు ఒకరోజు దీక్ష చేస్తామని పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికుల సంక్షేమానికి, అసంఘటిత రంగం హమాలీ ట్రాన్స్‌పోర్ట్ రంగాల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కార్మిక హక్కుల కనీస వేతనాలు, పని భద్రత తదితర చట్టబద్ధహక్కుల రక్షణకై సీఐటీయూ చేస్తున్న పోరాటాలలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికారు మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు బీ.ప్రమీల, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సలీం, అవుత సైదులు, నారబోయిన శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, నల్ల వెంకటయ్య, ఏర్పుల యాదయ్య, కానుగు లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు మల్లు గౌతమ్‌రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, కరీమ్మునిసా, రామచంద్రం, వినోద్, దయానంద్, బాబునాయక్, శంకర్, సైదాచారి, సుదీర్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

మోడీ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-వేములపల్లి

మద్దతు ధరల గ్యారెంటి చట్టం అమలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వాయి రామ్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో వ్యవసాయానికి గత సంవత్సరం కంటే 50 వేల కోట్లు కోత పెట్టారన్నారు. రైతులకు పెంచాల్సిన బడ్జెట్ తగ్గించడం దుర్మార్గమన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని 2014లో మోడీ వాగ్దానం చేశారన్నారు. 8 సంవత్సరాలలో రెట్టింపైన రైతుల అప్పుల కోసం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తెస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చారన్నారు. కానీ నేటి వరకు దాని ఊసు ఎత్తటం లేదని తెలిపారు. తక్షణమే మద్దతు ధరల గ్యారెంటీ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కోడి రెక్క వెంకన్న, పుట్టల సైదులు, ఏసు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ధర్నా



నవతెలంగాణ-నకిరేకల్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్ పార్టీ, ఎన్ఎస్ యూఐ విద్యార్థి సంఘాల నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ నకిరేకల్ మైనార్టీ గురుకుల పాఠశాలను కట్టంగూరుకు తరలించ వద్దన్నారు. అదేవిధంగా డిగ్రీ కళాశాల, బీసీ గురుకుల ,మైనార్టీ గురుకుల పాఠశాలలకు పక్కాభవనాలు నిర్మించాలన్నారు. పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారాలని చెప్పుకునే స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పట్టణంలో నెలకొని ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ధర్నా విషయం తెలుసుకున్న పోలీసులు క్యాంప్ కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహిస్తున్న వారిని పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కోశాధికారి కొవ్వూరి రంజిత్, నియోజకవర్గ నాయకుడు గద్దపాటి రమేష్, నియోజకవర్గ కోశాధికారి కొవ్వూరి రంజిత్, చిట్యాల మండల అధ్యక్షురాలు చుక్క పూజిత,విజయ్,నందుపట్ల శృతి విద్యార్థి యూనియన్ నాయకులు అంజన్‌కుమార్‌యాదవ్, జిల్లా సంపత్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్పీ కే.అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు -2 వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కే.అపూర్వరావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.18 సంవత్సరాల పై బడిన ప్రతి ఒక్కరూ టెస్టుల చేయించుకోవాలని అన్నారు. పోలీస్ అధికారులు,సిబ్బంది వివిధ విభాగాల్లో విధుల్లో పనిచేస్తున్నందున ఒకే రోజు అందరికీ పరీక్షలు నిర్వహించడం సాధ్యం కాదు కాబట్టి అందరికీ కంటి పరీక్షలు పూర్తయ్యే వరకు ఈ వైద్య శిబిరాన్ని కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నరసింహరెడ్డి, రమేష్, ఏఓ మంజు భార్గవి, సీఐలు ఆదిరెడ్డి, వీర రాఘవులు, మహేశ్వర్, సత్యం, ఆర్ఐలు స్పర్జన్ రాజ్, హరిబాబు, శ్రీను, సంతోష్, పోలీస్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ ప్రదీప్తా కుమార్, పోలీస్ అధికారుల సంఘం నాయకులు సోమయ్య, సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వీవోఏలను ముందస్తుగా అదుపులోకి తీసుకున్న పోలీసులు

నవతెలంగాణ-నాంపల్లి



ఇందిరా క్రాంతి పథకంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న గ్రామ సంఘం సహాయకులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం హైదరాబాదులోని సుందరయ్య పార్క్ వద్ద జరిగే మహాధర్నాకు వెళుతున్న నాంపల్లి మండలంలోని వీవోఏలను నాంపల్లి పోలీసులు ముందస్తుగా శుక్రవారం ఉదయాన్నే అందరిని అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వీవోఏలు తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ధర్నా చేయడానికి వెళుతున్న తమను అడ్డుకొని, అక్రమంగా పోలీస్ స్టేషన్‌కు తరలించడానికి ఖండిస్తూ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీవోఏల నాయకులు మాట్లాడుతూ గ్రామాలలో మహిళలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి ఆర్థిక అభివృద్ధికి మహిళా సంఘాల ద్వారా సేవలు అందిస్తున్న తమకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, భీమా సౌకర్యం కల్పించాలని, వీవోఏల ఆన్లైన్ మీటింగ్ రద్దు చేయాలని, గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని, టార్గెట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమల్లి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పాల్గొని వీవోఏలకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం మండల అధ్యక్షురాలు ఎస్‌కే. సైదాబేగం, మండల కార్యదర్శి ఎస్‌కే. ఫర్హాన, శ్యామల, బిక్షప్పమ్మ, శ్రీలత, అలివేలు, రోజా రాణి, పద్మ, శ్రీను, ఇంద్రయ్య, ప్రవీణ్, దీప, సౌమ్య తదితరులున్నారు.

మొక్కలను సంరక్షించుకోవాలి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మొక్కలకు ప్రతిరోజు నీటిని పట్టి సంరక్షించుకోవాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ. రమణాచారి అన్నారు. హరిత శుక్రవారంలో భాగంగా పట్టణంలోని చర్లపల్లిలో గల కేవీఆర్ అర్బన్ పార్క్‌లో మొక్కలను నాటి నీటిని పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఈలు అశోక్, వెంకన్న, ఏఈ దిలీప్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ శంకర్, హరితహారం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ల ఎదుట రైతుల ధర్నా

నవతెలంగాణ-నకిరేకల్



వ్యవసాయానికి 24 గంటల కరెంటుకు బదులుగా కేవలం రెండు గంటలు సరఫరా చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం రైతులు విద్యుత్ సబ్ స్టేషన్ల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కడపర్తి, మర్రూరు, చందుపట్ల గ్రామాల రైతులు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా వ్యవసాయానికి రెండు గంటల కరెంటును సరఫరా చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర కరెంటు సరఫరా వల్ల వరి పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గంలో యాసంగి పంటలకు కరెంటు కోత లేకుండా 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇవ్వాలని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం నకిరేకల్ ఏడీఈ కార్యాలయంలో ఏడీఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంటు కోతలతో వరి పంట వేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడలేని విధంగా నకిరేకల్ నియోజకవర్గంలోనే కరెంటు కోతలు అధికంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అసెంబ్లీలో ఎందుకు ప్రస్తావించరని ప్రశ్నించారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వకపోతే భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, నాయకులు చింతల శ్రీనివాస్ యాదవ్, వంటెపాక సతీష్, చెరుపల్లి సైదులు, పశుపతి, పందిరి సతీష్, మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజంలో జరిగే అన్యాయాలపై కవిత్వాలు రాయాలి

- కవి డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండకలెక్టర్

విద్యార్థులు సమాజంలో జరిగే అన్యాయాలపై కవిత్వాలు రాయాలని ప్రముఖ కవి డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్) తెలంగాణ సాహితి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కవితల, పాటల పోటీలు నిర్వహించారు. డీవైఎఫ్ఐ నాయకులు, యువకవి బూరుగు గోపికృష్ణ అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రముఖ కవి డాక్టర్ సుంకి రెడ్డి నారాయణరెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు అన్యాయాలపై రాసే కవిత్వం సమాజాన్ని మార్చే విధంగా ఉండాలన్నారు. విద్యార్థులు స్మార్ట్ ఫోన్‌తో సమయం వృధా చేయకుండా గ్రంథాలయంలో పుస్తకాలు చదవాలన్నారు. కవితల, పాటల ద్వారానే ప్రజలు చైతన్యమై అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. అనంతరం కవి, తెలుగు లెక్చరర్ డాక్టర్ కృష్ణ కౌండిన్య తెలంగాణ సాహితి సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతోజు మోహనకృష్ణ లు మాట్లాడుతూ వ్యవహారిక భాషలో కవిత్వం రాయాలని, తెలంగాణ అనేకమంది కవులు పుట్టిన నేల అన్నారు. రచయితలకు మరణం ఉండదని, వారి రచనల ద్వారా జనంలో ఎప్పుడూ జీవించే ఉంటారన్నారు. డీవైఎఫ్ఐ అధ్యక్షులు కోట రమేష్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు సినిమాలలోని పాటలే నిజమైన కవితలు అనుకుంటున్నారని, కానీ జనంలో పుట్టిన కవితలే నిజమైన కవితలు అన్నారు. కవితల్లో, పాటల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శ్రావణ్, నర్మదా, శిరీష, శారదలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్, తెలుగు లెక్చరర్ వీరన్న, నరేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బిట్టు రేణుక, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్, డివైఎఫ్ఐ నాయకులు పాలాది కార్తీక్, కార్లపూడి రాము, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమానికి మంచి గుర్తింపు

నవతెలంగాణ-నకిరేకల్




ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమం నేడు దేశంలో మంచి గుర్తింపు పొందిందని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని తాటికల్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గాధగోని శ్రీలత కొండయ్య, మాజీ సర్పంచ్ చనగాని సుధాకర్, నాయకులు నందా యాదవ్, వెంకన్న, వినోద్, వేణు, రామలింగం, రామకృష్ణ, కంటి వెలుగు సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, బీజీఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన వసతిలో శుభ్రతను పాటించండి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఏర్పాట్లలో పరిశుభ్రతను పాటించాలని ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని తాటికల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజన వసతి, విద్యా బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లల హాజరు గర్భిణీ స్త్రీలు, పిల్లలకు అందించే పోషక పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తగ్గుదలపై దృష్టి సారించాలని సూచించారు. ఆమె వెంట బీజీఆర్ సైన్యం ప్రతినిధులు ఉన్నారు.



చింతపల్లి ప్రెస్‌క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కొలుకులపల్లి కొండల్, ప్రధాన కార్యదర్శిగా ఆరెకంటి రాధాకృష్ణ ,కోశాధికారి గా పోల అశోక్, ఉపాధ్యక్షులుగా కేశగోని వెంకటేష్, గోవిందు ప్రసాద్, కార్యదర్శులుగా జెల్ల నర్సింహ్మా, చింతకుంట్ల రాఖేష్, సహాయ కార్యదర్శులుగా వైద్యుల ప్రవీణ్‌శర్మ, పసునూరి వెంకటేష్, గౌరవ అధ్యక్షులుగా కేశగోని పరమేశ్, పీఠం వెంకటేష్, కార్య నిర్వాహక కార్యదర్శిగా వనమాల వెంకటేష్, గౌరవ సలహాదారుగా పుప్పాల వెంకటేశ్వరు, కార్యవర్గ సభ్యులుగా బాబన్న, మొక్తాల శేఖర్, జోగు వెంకటేష్, ఇరిగి శేఖర్, అలీ, విఠల్, సత్యనారాయణలు ఎన్నికయ్యారు. అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొండలు మాట్లాడుతూ.. పత్రిక రంగాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించేలా కృషి చేస్తానని, విలేకరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, విలేకరులపై దాడికి ఖండిస్తూ వారి సంక్షేమం గురించి పాటుపడతానన్నారు. విలేకరులకు గౌరవ వేతనం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

అంకెల గారడిగా ఉన్న రాష్ట్ర బడ్జెట్

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడిగా ఉందని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి మస్కుల సైదమ్మ, ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మస్కుల మట్టయ్యలు అన్నారు. శుక్రవారం ఎంసీపీఐయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా, వైద్య ఉద్యోగ, ఉపాధి, స్త్రీ, శిశు సంక్షేమ రంగాలతో పాటు వ్యవసాయ రంగానికి, బీసీ సంక్షేమానికి, విద్యుత్ రంగానికి కేటాయించిన నిధులు వారి జనాభా నిష్పత్తి ప్రకారం ఏమాత్రం సరిపోవన్నారు. కేంద్ర బడ్జెట్లో జనాభా నిష్పత్తి ప్రకారం నిధుల కేటాయింపు చేయాలన్నారు. ప్రజలపై విద్యుత్ భారం పడకుండా బడ్జెట్‌లో సవరణలు చేసి శాస్త్రీయమైన కేటాంపులు చేయాలన్నారు. ఎన్నికల్లో చేసిన హామీ మేరకు డబుల్ బెడ్ రూమ్ పథకాన్ని అమలు చేయాలని, పేదలకు ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, సందీప్, కాశి, కిరణ్, వెంకన్న, కృష్ణ, రాంబాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తాంద్ర కుమార్ వర్ధంతి సభను జయప్రదం చేయండి



నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

ఫిబ్రవరి 14న ఎంసీపీఐయూ అగ్రనేత, ప్రజల నాయకుడు తాంద్ర కుమార్ ప్రథమ వర్ధంతి సభ, విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య అన్నారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, నాయకులు కాశి, జ్యోతి, వెంకన్న, కిరణ్, సందీప్, కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలనాథ స్వామి దేవస్థానం చైర్మెన్‌గా రాజుగౌడ్

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని తిరుమలనాథ స్వామి గుడి చైర్మెన్‌గా బాలగోని రాజుగౌడ్ గురువారం నియమితులయ్యారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశానుసారం నియామక పత్రాన్ని ఎంపీపీ కొలను సునీత వెంకటేష్, జడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆవుల అయిలయ్యలు అందజేశారు. డైరెక్టర్‌లుగా ఆవుల జానయ్య ఏదుళ్ళ రాంరెడ్డి, ఏర్పుల పార్వతమ్మ ఆరూరి శ్రీనివాసులు నియమితులయ్యారు.

జాతీయ రహదారి దిగ్బంధ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్



ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న విజయవాడ హైదరాబాద్ 365 జాతీయ రహదారిని దిగ్బంధిస్తున్నట్లు ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న పేర్కొన్నారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలో రహదారి దిగ్బంధ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సామాజిక న్యాయాన్ని సమర్థించే వివిధ రాజకీయ పక్షాలు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు వర్గీకరణ పోరాటానికి బాసటగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి బోడ సునీల్, ప్రతినిధులు మచ్చ ఏడుకొండలు, మడుపు శ్రీనివాస్, బైరుపాక శివ, వంగూరి రామన్న, ప్రసాద్, పందిరి రమేష్, గార్లపాటి ప్రసాద్, నిరంజన్, ఏర్పుల అశోక్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సీతయ్య జన్మదిన వేడుకలు

తుంగతుర్తి : తుంగతుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వారిని ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సహకారంతో మండల అభివృద్ధికి తాటికొండ సీతన్న చేస్తున్న సేవలు అనితర సాధ్యమని కొని యాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, పూసపల్లి శ్రీనివాస్, ముత్యాల వెంకన్న ,కటకం సూరయ్య ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆడపడుచులకు వరం కల్యాణలక్ష్మీ

నవతెలంగాణ-నాగారం

పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మీ పథకం గొప్ప వరం లాంటిదని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో లబ్దిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మీ చెక్కులను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ యారాల రాంరెడ్డి, తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, సర్పంచులు వేల్పుసాలయ్య, తీగుళ్ల స్వరూప ప్రశాంత్, ఎంపీటీసీ ఏగురి మంజుల పాల్గొన్నారు.



భవితకు వెలుగు కంటి వెలుగు

నవతెలంగాణ-సూర్యాపేట

భవితకు వెలుగు కంటి వెలుగు అని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీని వాస్ అన్నారు. శుక్రవారం పట ణంలోని 9,16, 6 వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్య తెలంగాణే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అన్నారు. కంటిచూపు ఉంటేనే మన జీవితం ముందుకెళ్తుందని పేర్కొన్నారు. అంధత్వంలేని తెలంగాణ కోసం కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగుశిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. కేంద్రాల్లో కంటి వెలుగు స్క్రీనింగ్ పరిక్షల నిర్వహణ అద్భుతంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, వార్డు కౌన్సిలర్స్ నీలా లింగానాయక్, శాలిగంటి సరిత, వార్డ్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు, మెడికల్ ఆఫీసర్లు, పీఎంవోలు, డీఈవోలు, ఏఎన్ఎంలు, టీఎంసీలు, మున్సిపాలిటీ అధికారులు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



జేఈఈ ఫలితాలలో 'పేట' విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-సూర్యాపేట

ఐఐటీ,ఎన్ఐటీల్లో ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించే ప్రతిష్టాత్మకమైన జేఈఈ 2023 తొలిసెషన్ ఫలితాలలో సూర్యాపేట పట్టణానికి చెందిన దేశగాని చెన్నకేశవగౌడ్ విద్యార్థి రికార్డు స్థాయిలో 99.87 పర్సెంటైల్ సాధించి పట్టణానికి గుర్తింపు తీసుకొచ్చాడు. ప్రస్తుతం కేశవ్‌గౌడ్ హైదరాబాద్‌లోని నారాయణ కళాశాల రావిర్యాల బ్రాంచిలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. కాగా ఫస్టియర్ ఐపీఈ పరీక్షలో స్టేట్ నాల్గో ర్యాంకు సాధించి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా సన్మానం పొందిన విషయం తెలిసింది. నేడు జేఈఈ మెయిన్స్‌లో 100 గాను 99.87 పర్సంటైల్ సాధించి మరోమారు సూర్యాపేట పేరు రాష్ట్రంలో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా విద్యార్థి చెన్న కేశవగౌడ్ మాట్లాడుతూ తనకు సహకరించిన కోర్ డీన్ కే.వెంకటరెడ్డి, డీన్ శ్రీనివాస్‌రావు, ఏజీఎం జి.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ వినయ్, లెక్చరర్లకు, అడ్మినిస్ట్రేటర్లకు, కవి, గాయకుడు అయిన తన మేనమామ అయిన కొంపెల్లి దశరథకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా పలువురు కేశవ్‌ను అభినందించారు.



ఆర్టీసీ బలోపేతానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆర్టీసీ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డిపోకు మంజూరైన 10 కొత్త బస్సులను ఎమ్మెల్యే ప్రారం భించి మాట్లాడారు. ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీని అన్ని విధాలుగా బలోపేతం చేస్తుందన్నారు. ప్రయాణ ప్రాంగణాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఆర్టీసీ నష్టాల ఊబిలో కురకపోయిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసీని లాభాలను బాటలో నడిపేందుకు కృషి చేస్తున్నారన్నారు. కార్మికుల సమస్యలన్నింటిని ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. ప్రజల సౌకర్యం కోసం ప్రయాణంతో పాటు సరుకుల రవాణాకు కార్గో సర్వీసులు కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులకు భరోసా ఉంటుందన్నారు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దన్నారు. ప్రజలు ఆర్టీసీని ఆదరించాలన్నారు. ఆర్టీసీ డిపో బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఆర్టీసీ బస్టాండ్ నిర్వహిస్తున్నట్టు క్యాంటీన్ క్వాలిటీ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, డిపో అధికారులు, కౌన్సిలర్లు, మండలఅధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా గోస బీజేపీ భరోసా సమావేశం

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో 266, 267, 268, 269 బూత్ కమిటీల శక్తికేంద్రాల ఇంచార్జ్ మేకల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రజాగోస బీజేపీ భరోసా శక్తికేంద్రాల కార్నర్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ రామినేని ప్రభాకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యారెడ్డి, అసెంబ్లీ పాలక్ దాసరి మల్లేశం, అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశ్వీరదించిన మల్లునాగార్జునరెడ్డి

నవతెలంగాణ-మునగాల

మండలకేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు గడ్డం వెంకన్న కౌసల్య ల ఏకైక కుమారుడు గోపి కావ్యల వివాహం శు క్రవారం మునగాలలో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి హాజరై వధూవరులను ఆశ్వీరదించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లిసైదులు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మిట్ట గణుపుల ముత్యాలు, ఎస్‌కె సైదా,పార్టీ మునగాల గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం వినోద్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు వట్టెపు చిన్న సైదులు, డాక్టర్ ఉప్పల శ్రీనివాసరెడ్డి, ఉప్పుల పిచ్చమ్మ పాల్గొన్నారు.



దొరల గడీలపాలనను అంతమొందించాలి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-కోదాడరూరల్

ఈ దొరల గడీల పాలన అంతమొందించాలని డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. శు క్రవారం చిలుకూరు మండలపరిధిలోని బేతవోలు గ్రామంలో జరుగుతున్న కనకదుర్గ దేవి జాతరకు వెళ్తున్న క్రమంలో పట్టణానికి విచ్చేశారు. దీంతో పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి రంగా థియేటర్ చౌరస్తాలో ఆయన మాట్లాడారు. బీఎస్పీ కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. రానున్న రోజుల్లో ప్రగతిభవన్ పై ఎగిరేది నీలిరంగు జెండా మాత్రమేనన్నారు. కార్మికుల, అన్ని వర్గాల వాళ్ళు బాగు పడాలంటే బీఎస్పీని గెలిపించాలని కోరారు. గడీల పాలనను అంతమొందించేందుకు బీఎస్పీని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 1300మంది అమరుల త్యాగాలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. దోపిడీ కుటుంబపాలనను అంత మోందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యులు పిల్లుట్ల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర రైతు వ్యతిరేకవిధానాలపై ఉద్యమాలు చేయాలి

నవతెలంగాణ కోదాడరూరల్

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం రైతుసంఘం,ప్రజాసంఘాల పిలుపులో భాగంగా పట్టణంలోని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ రైతులకు ఆశాజనకంగా లేకపోవడాన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రతులను దహనం చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా రాసి ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందన్నారు. రైతులకు కనీస మద్దతుధర చట్టం చేస్తానని చెప్పి అమలు చేయలేదన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయలేదన్నారు. ఎరువుల సబ్సిడీని కుదించడంతో ఆహార భద్రతకు తీవ్ర ముప్పొస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ఉపాధి చూపిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్నికి నిధులు కోత పెట్టారన్నారు. గత బడ్జెట్ కన్నా నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా తక్కువగా ఉందన్నారు. కార్మికులకు సైతం కోత పెట్టారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, రైతు సంఘం నాయకులు వి.రాములు, సైదులు,సీఐటీయూ నాయకులు కాటయ్య, వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లింగయ్య ప్రభాకర్, ఏసోబు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



నేటి యువత రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలి

నవతెలంగాణ-చిలుకూరు

నేటి యువత రాబోవు తరాలకు ఆదర్శంగా నిలవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. ఆనాడు యువకులుగా ఉండి చేసిన త్యాగాల ఫలితం మూలంగానే మనం ప్రయాణం చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే నేటి యువకులు వేసిన బాటలోనే రాబోవు యువకులు ముందుంటారన్నారు. శుక్రవారం మండలంలోని బేతవోలు గ్రామంలో కనకదుర్గమ్మ జాతరకు హాజరై మాట్లాడారు. యువకులు జాతరను వైభవంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. కనకదుర్గమ్మ దీవెనలతో గ్రామంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలన్నారు. ప్రధానమంత్రి మోడీ అవలంబిస్తున్న విధానాలను ఎక్కడికక్కడ ఎండగట్టాలన్నారు. లేనిపక్షంలో రాబోవు తరాలకు ప్రమాదకరంగా మారే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మిట్టగనుపుల ముత్యాలు, జే నర్సింహారావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి చినరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు, బత్తిని వెంకటయ్య, ఎగ్గడి లింగయ్య, పిల్లి వీరమల్లు, మైలారిశెట్టి లింగయ్య, గట్టు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.





ఆర్ఎంపీ నిర్లక్ష్యంతో చిన్నారి నడవలేని పరిస్థితి

- కన్నీరు మున్నీరవుతున్న తల్లిదండ్రులు
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆర్ఎంపీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓ బాలునికి ఇంజక్షన్ వేయడంతో బాలుడు నడవలేని పరిస్థితి దాపురించిన సంఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. బాధితులు ధరావత్ వెంకటేశ్వర్లు భార్య పుష్ప తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 30న బాబుకు జ్వరం రావడంతో మంగళతండాలోని ఆర్ఎంపీ షేక్‌పాషా వద్దకు తీసుకెళ్లారు. ఆ సమయంలో ఆర్ఎంపీ కుమారుడు తమ కుమారునికి ఇంజక్షన్ చేశారు. తిరిగి మరలా కేవలం 30 నిమిషాలలో ఇంజక్షన్ వేయడంతో అప్పటినుండి బాబు నడవలేకపోతున్నాడు. ఖమ్మం పట్టణంలోని ప్రయివేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించినప్పటికీ మార్పు లేదు. గురువారం కోదాడలోని ప్రభుత్వాస్పత్రిలో వైద్యులను సంప్రదించగా మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి కానీ, ఉస్మానియా ఆస్పత్రికి కానీ వెళ్లాలని సూచించారు. ఇదే విషయమై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆర్ఎంపీ పాషా, ఆర్ఎంపీ కుమారునిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలోని ఆరోగ్యకేంద్రాన్ని డీఎంహెచ్ఓ కోటాచలం శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలందించడంలో సిబ్బంది ముందంజలో ఉండాలన్నారు. గర్భిణులకు సాధారణ డెలివరీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లల టీకాలు వేసే విషయంలో సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చే ప్రతిఒక్కరి పేరు రికార్డులలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ హర్షవర్ధన్, డాక్టర్ స్రవంతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో రక్తం కొరత అధికంగా ఉన్నదని,ప్రతిఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్నగౌడ్ పిలుపు నిచ్చారు. డెలివరీ కోసం పాముల పద్మ శుక్రవారం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్‌కు చేరగా రక్తం అందక ప్రాణాపాయ స్థితిలో ఉండగా బైరు నిఖిల్ భార్గవ్ గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేసి ఆదుకున్నారు. ఈ సందర్భంగా బైరు వెంకన్న మాట్లాడుతూ పాముల పద్మ మహిళ డెలివరీ కోసం గవర్నమెంట్ హాస్పిటల్ చేరగా ఆమెకు అత్యవసరముగా బీ పాజిటివ్ రక్తం అవసరం కాగా ఆమె బంధువులు తనను సంప్రదించగా వెంటనే తన కుమారుడు బైరు నిఖిల్ భార్గవ్ ద్వారా బి పాజిటివ్ రక్తాన్ని అందించామన్నారు.



త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

- అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రంలో, అప్పన్నపేట గ్రామాల్లో మన ఊరు మనబడికి సంబంధించిన పనులను శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ పాటిల్‌హేమంత్ కేశవ్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనుల గురించి ఆయన ఆరా తీశారు. ఉపాధి నిధులతో చేసే పనులు పూర్తి కాకపోవడంతో పనుల ఆలస్యంపై సర్పంచ్ సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డిని ఆలస్యానికి కారణాలు అడిగి, కార్యక్రమాలను మొదలుపెట్టి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి నిధుల ద్వారా చేపట్టే ప్రహరీ టాయిలెట్స్,క్రీడాప్రాంగణం లాంటి పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అప్పన్నపేట గ్రామంలో క్రీడా ప్రాంగణం కోసం కేటాయించబడిన ఖాళీ స్థలం కొంతమంది నిరుపేదల కుటుంబాలకు ఇల్లు నిర్మించు కునేందుకు ప్రభుత్వం పట్టాలిచ్చిందని ఇండ్లు కట్టుకునే ఆర్థిక స్తోమత లేకపోవడంతో స్థలం ఖాళీగా ఉందని అడిషనల్ కలెక్టర్ దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. తమకు పట్టాలు ఇచ్చిన స్థలాన్ని క్రీడా ప్రాంగణానికి ఇచ్చేందుకు మండల అధికారులు సిద్ధపడుతున్నారన్నారు. దీని పరిశీలించి మాకు కేటాయించిన స్థలాలను మాకే ఇవ్వాలని పట్టాదారులు అడిషనల్ కలెక్టర్ కోరారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నిరుపేద కుటుంబాలకి న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో వనజ, ఎంపీఓ లావణ్య, ఎంఈఓ చత్రు, ఎంపీటీసీ కడియం స్వప్న, సర్పంచులు త్రిపురం సీతారాంరెడ్డి, ఎడవెల్లి చంద్రారెడ్డి, రామకృష్ణ చంద్రయ్య, శివకుమార్, పురుషోత్తమరెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతుందని విద్యుత్ వినియోగదారుల రాష్ట్ర చైర్మెన్ దిలీప్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక విద్యుత్ డీఈ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నాలుగు సీజీఆర్ఎఫ్ విభాగాలుగా విభజించిందన్నారు. ఈ నాలుగు విభాగాలు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఇప్పటివరకు తమపరిధిలోని ఉమ్మడి నల్లగొండ జిల్లా మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలలో 650 ఫిర్యాదులను స్వీకరించామన్నారు. అందులో 500 ఫిర్యాదులను పరిష్కరించినట్టు తెలిపారు. ముఖ్యంగా ప్రతి ప్రాంతంలోనూ రైతుల నుండి గ్రామీణ ప్రాంత రైతుల నుండి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు స్తంభాలు కనెక్షన్ వైర్ ఏర్పాట్లు చేయకపోవడంతో ఈ అంశాలపై ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ప్రభుత్వం నాలుగు సీజీఆర్ఎఫ్ విభాగాలుగా ప్రతి జిల్లాలోని డీఈ కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరించి అక్కడే సమస్యను పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. అక్కడ పరిష్కారం కాకపోతే సీజీఆర్ఎఫ్ ఫిర్యాదు చేయొచ్చన్నారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకత ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బోర్డు టెక్నికల్ అధికారి నాగేశ్వరరావు,ఉమ్మడిజిల్లా ఎస్పీ బాలరాజు, హుజూర్‌నగర్ సూర్యాపేట డీఈలు వెంకటకృష్ణయ్య, శ్రీనివాస్, ఏడీ సక్రునాయక్, అధికారులు రాంప్రసాద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుపై అవగాహన కల్పించండి

- అదనపుకలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ వైద్యసిబ్బందికి సూచించారు. మండలపరిధిలోని మాచారం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆయన అకస్మికంగా సందర్శించి మాట్లాడారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు నమోదు చేయాలన్నారు. కంటి చూపుతో బాధపడుతున్న వారికి ఈ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో మొత్తం కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేసుకోవాల్సిన వారు 873 మంది ఉండగా 641 మందికి పరీక్షలు పూర్తయ్యాయన్నారు. 175 మందికి కళ్లద్దాలు అందించడం జరిగిందన్నారు. 36 మందికి ఫిక్సింగ్ గ్లాస్ వేయాలని 46 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని, కాయ కాసిన కన్ను వారు ఇద్దరూ, మెల్లకన్ను వారు ఇద్దరు, కంటిలో పొరలు వచ్చిన వారు 56 మంది ఉన్నారని హెచ్ఈఓ శ్రీనివాసులు వివరణ ఇచ్చారు. గ్రామంలో ఈ నెల 13వ తారీకు వరకు క్యాంపులో కంటి పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపిడిఓ బాణాల శ్రీనివాస్, సర్పంచ్ బొల్లక సైదమ్మబొబ్బయ్య, డాక్టర్ స్వాతి, ఏఎన్ఎం దుర్గాభవాని, ఏఎన్ఎం వీరమ్మ, ప్రమీల, ఆశాలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ధన్యజీవి ధనియాకుల గురవయ్య

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

ధనియాకుల గురవయ్య...ఈ పేరు వింటే 22 సవంత్సరాలక్రితం సూర్యాపేట ప్రాంతంలో పేదలకు ఆత్మీయ బంధువు, గుడిసె వాసుల గుండె చప్పుడు.... ముఖ్యంగా పెన్ పహాడ్ మండలం ప్రతి పల్లెలో పేరు తెల్వనీ, తలుసు కోని వారు లేరు. గురవయ్య పాలేరుతో తన జీవితాన్ని ప్రారంభించి సూర్యాపేట , తుంగ తుర్తి ఉమ్మడి డివిజన్ కార్యదర్శి దాక ఎదిగారు. వ్యవసాయ కూలీలతో కలియ తిరిగి ,దళిత వాడల్లో పెరిగి, పేదల కష్టాలు చూసి, అనుభవించి, భూస్వామ్య ల దోపిడీ పాలేర్లతో పల్లెల్లో వెట్టి చాకిరి చేయించుకునే విధానాన్ని కి చలించి సంఘం పెట్టి ఎర్రజెండా చేత బట్టి , కూలీలకు కూలీ పెంచి, పేదలకు భూమిని పంచి గడిలో దొరలకు ఎదురు నిలిచి పోరు బాటలో పేదలకు ఆత్మ బంధువు అయ్యాడు...పెన్ పహాడ్ మండలంలో చిన్నకారు రైతులు, పేద వ్యవసాయ కార్మికులు, ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంచి ప్రభుత్వము పై వత్తిడి చేయించి పార్టి అధ్వర్యంలో అప్పటి మిర్యాలగడ పార్ల మెంట్ సభ్యులుగా ఉన్న భీమిరెడ్డి నర్సింహ రెడ్డి సహకారం తో పక్క గృహాలు నిర్మించారు. రాత్రి పగలు ఎరుగక ఎప్పుడూ ఎక్కడ ఏ పేద వానికి కష్టం వచ్చినా తలకు రువ్వాలు చుట్టుకొని సంచి చంకకు వేసుకొని సమయం అనేది చూడకుండా కార్య కర్తను వెంట బెట్టుకొని వెళ్ళేవారు. సమస్య పరిష్కారము అయ్యేంత వరకు అక్కడే ఉండేవారు. ప్రతి గ్రామం లో పేరు పెట్టీ వరుసలు పెట్టీ పిలిసేవారు. ఎంతటి వారైనా గురవయ్య గారు అని పిలిసెబట్టి చూస్తే ఆయన ప్రజా బలం, ప్రజా అభిమానం అంతటి గొప్పది. అయన ఉంటే ఊరు, మండలం పెత్తందారుల చేతికి రాదని, ఏదో రకంగా, భౌతికంగా మట్టు బెట్టాలని కుట్రలు చేసింద్రు. కుట్రలు పసి గట్టిండు గురవయ్య. ప్రాణం పోయినా ప్రజలను, ప్రజా పోరాటాలకు దూరం కానన్నరు. ఇక లాభం లేదని 1992లో సాయంత్రం సూర్యాపేట కు సాగర్ కాలువపై బస్టాండు వరకు నడుసుకుంటు వెళుతుంటే శత్రువు ఎదురుగా వచ్చి కత్తితో పొడిచిండు... కాలితో తన్ని చేతితో కాడుపు ను వత్తి పట్టుకొని కారే రక్తాన్ని అదిమి పట్టి శత్రువు తో కోట్లాది ప్రాణాలు దక్కించుకున్నారు. ఊరులోని జనం ఆగ్రహించారు. శత్రువు లను తరిమీ కొట్టారు. శత్రువులు కుట్ర కేసులు పెట్టారు. నిర్బంధాలు పెంచారు....అనేక మంది మెరిక లాంటి కార్యకర్తలు నెలల తరబడి ఊర్లు వదిలి పెట్టి పిల్లలకు దూరం అయ్యి అండర్ గ్రౌండ్ లోకి వెళ్లారు. అప్పుడు గురవయ్య పిల్లలు బంధువుల ఇండ్లలో తల దాసుకున్నారు. గురవయ్య ముఖ్య అనుచరుడు, చౌర్యాల సైధయ్య ను అదే సవంత్సరం మే నెలలో అన్నారం సాగర్ బిడ్జ్ దగ్గర వేట కొడవళ్ళతో వెంట బడి నరికి చంపారు...గురవయ్య కంట నీరు ఆగలేదు. సైదయ్య బ్రతికుండాలే, జాగ్రత గా ఉండు అని హెచ్చరించే వారు. కానీ శత్రువుల చేతికి చిక్కి ప్రాణాలు వదిలి అమరుడాయ్యారు. తిరిగి ఊరు నీ ఒక్కటి చేసి గ్రామ సర్పంచ్ గా తన సతీ మనీ లక్ష్మమ్మ నీ గెలిపించారు. కక్ష పెంచుకున్న కసాయి కాంగ్రెస్ కిరాయి హంతకులు గురవయ్య ను చంపటానికి కుట్రలు చేస్తూ 1999లో కోవర్ట్ ద్రోహం తో తెల్ల వారూ జామునా రైతు పని పై విద్యుత్ అధికారి తో మాట్లాడటానికి సూర్యాపేట కు అన్నారం నుండి రాగానే 7 గంటలకు రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర కత్తుల తో నరికి చంపారు. అప్పటికే అయన వయస్సు 70 సవంత్సరాలు. పల్లె జనం కన్నీరు పెట్టింది. మంచి మనిషి గురవయ్య లేడని తెలిసీ...అయన మరణించి నేటికీ 22 సవంత్సరాలు. ఎర్రజెండా ప్రజల తరుపున పోరాడుతూనే ఉంది. దోపిడీ ఉన్నంత వరకు ప్రజా పోరాటాలు ఉంటాయి. ప్రజల మనిషి గుర్వయ్యతో నాకు మంచి పరిచయాలు ఉన్నయి. అయన తో కలసి పని చేసినా అనుబంధం ఉంది. అయన చూపిన బాటలో, అయన ఎత్తిన జెండా దించకుండా ఈ దోపిడీ మనువాద ప్రభుత్వం పై పొరాడి నప్పుడే గురవయ్య కు నిజమైన శ్రద్దాంజలి ఘటించిన వాళ్ల గా ఉంటాం.



పాఠశాలకు గ్రీన్ చార్ట్ బోర్డులు అందజేత

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని పాము కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్థానిక ఎంపీటీసీ నరేష్ రెడ్డి శుక్రవారం తన కూతురి పుట్టినరోజు సందర్భంగా రూ.60 వేల విలువగల గ్రీన్ చాక్ బోర్డులు పాఠశాలకు విద్యార్థుల అవసరార్థం బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంపీటీసీ నరేష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శైలజ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు సుబ్బరాజు మహేందర్ ఎస్ఎంసీ చైర్మెన్ చిక్క మంజుల , తదితరులు పాల్గొన్నారు .

ఎమ్మెల్యే సునీతకు ఆహ్వానం

నవతెలంగాణ -ఆలేరు రూరల్



మండలంలోని మాటూరు గ్రామంలో ఈ నెల 15 16 తేదీలలో దుర్గమ్మ పండుగ ఉన్న సందర్భంగా గ్రామ సర్పంచ్ స్వప్న స్కైలాబ్ రెడ్డి ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని వారి నివాసంలో శుక్రవారం కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ,వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు స్వామి, నాయకులు ఉషా కిరణ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ సునీత చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ -రాజాపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సునీత చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మెయిన్ రోడ్ సైడ్ డ్రైనేజీ గాను రూ.55 లక్షలు అంగడి బజార్ నుండి కురుమ సంఘం వరకు డబుల్ సీసీ రోడ్డు కోసం రూ.25 లక్షల రూపాయలు మొత్తం గ్రామానికి రూ.80 లక్షల మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం గ్రామ సర్పంచ్ గాడి పెల్లి శ్రావణ్ కుమార్, రాజపేట టిఆర్ఎస్ మండల పార్టీ యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ కుమార్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం రాజు, మండల కోశాధికారిక కటకం స్వామి, సీనియర్ నాయకులు వెంకటేశం , బాలరాజు, అశోక్, మాజీ సర్పంచులు గుర్రం సిద్ధి రాములు, రామిండ్ల నరేందర్, మాజీ ఎంపిటిసి బింగి అశోక్, డొంకెన్ మహేందర్ , తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి, కొండమడుగు ప్రాంతాల్లో తనిఖీలు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి జిల్లా కేంద్రంలో, కొండమడుగు ప్రాంతాలలోని పాల కేంద్రాలను శుక్రవారం యాదాద్రి ఫుడ్ సేఫ్టీ డిసిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి తనిఖీ చేశారు. ప్రతి పాల కేంద్రం నుంచి స్వీకరించి పాల పరీక్ష కేంద్రమైన ఎంసీఎంఎల్ నాచారం సెంటర్‌కు పరీక్ష నిమిత్తం పంపించారు. ప్రజలకు ఎలాంటి కల్తీ లేని పాలు, పాల ఉత్పత్తులను అందించాలని ఆదేశించారు.. పాల ఉత్పత్తులలో ఎలాంటి కల్తీ చేసిన కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు.



రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలి

నవతెలంగాణ-గుండాల

ఇచ్చిన మాట నిలబెట్టుకునే కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు పట్టం కట్టాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు.శుక్రవారం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర మరిపడిగ,గంగాపురం,బ ండకొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంతో బంగారు తెలంగాణ అవుతుందని అనుకుంటే అప్పుల తెలంగాణగా మార్చి ఆయన కుటుంబం బంగారంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు అండెం సంజీవరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరుపు యాదగిరి గౌడ్,మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు ద్యావ కృష్ణారెడ్డి,కోలుకొండ యాదగిరి,పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్,వైస చైర్మెన్ పురుగుల యాదలక్ష్మి,మాసాన్ పల్లి సర్పంచ్ ఏలూరి రాంరెడ్డి,పెద్దపడిశాల ఎంపీటీసీ కొర్న నరేష్ నాయకులు కేమిడి రవికుమార్,పొన్నగాని నారాయణ,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



మునిపంపుల పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని మునిపంపుల గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్య బోధన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదాసు కవిత యాదయ్య మాట్లాడుతూవిద్యార్థి దశలో నిర్వహించే అనేక కార్యక్రమాలు అంశాలు జీవితకాలం మంచి జ్ఞాపకాలుగా నిలిచిపోతాయన్నారు. విద్యార్థులకు విద్యాబోధన తో పాటు సమాజం పట్ల, కుటుంబ పట్ల అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచి రవికుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు డోగిపర్తి భాస్కర్ ,ఉపాధ్యాయులు కృష్ణయ్య వనజాత, ఉమా పాల్గొన్నారు.

బీసీల డిమాండ్ల సాధనకు కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

నవతెలంగాణ -రాజాపేట



బీసీల సంక్షేమం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ ఈనెల 13న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుటనిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2 లక్షల 90వేల 396 కోట్ల బడ్జెట్లో బీసీల సంక్షేమానికి కేవలం 6229 కోట్లు కేటాయించడాన్ని గమనిస్తే రాష్ట్ర జనాభాలో 50 శాతం గల బీసీలకు కేవలం 2 శాతం బడ్జెట్ కేటాయించి బీసీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 45 లక్షల కోట్ల బడ్జెట్లో కూడా బీసీల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కేవలం 2 శాతం బడ్జెట్ కేటాయించి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. దేశ వ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీల కులగనన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విద్యార్థి, యువజన ,సంక్షేమ సంఘాల నాయకులు ఉపేందర్, శ్రీశైలం, రాజు, రమేష్, ఉమేష్, కర్ణాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ రహదారి ప్రమాదాలకు..నిలయం

- కంకరపోసి వదిలేసిన వైనం
- దుమ్ముదూళితో ఇక్కట్లు
- ప్రమాదాల బారిన వాహనదారులు

నవతెలంగాణ -ఆలేరురూరల్



ఆలేరు నుండి అమ్మనబోలుకు వెళ్లే రహదారి గుంతలమయంగా మారడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా స్పందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. 2004లో ఆలేరు నుండి అమ్మనబోలు వరకు పదిహేను కిలోమీటర్ల వరకు రోడ్డును వేశారు. అప్పటి నుండి నేటి వరకు రోడ్డుకు ఎలాంటి మరమ్మతులు చేయలేదు. రోడ్డు మొత్తం ధ్వంసమైంది. గుంతలు పడడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అమ్మనబోలు నుండి ఆలేరుకు వెళ్లాలంటే మాటూరు ,శర్బనాపురం, ఇక్కుర్తి, మంతపురి, దిలావర్పూర్ ,బహదూర్ పేట గ్రామాల మీదుగా వెళ్లాల్సి వస్తోంది. కంకర పోసి వదిలేశారు. ఆ కంకర మీద వాహనాలు జారి కిందపడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలున్నాయి. అంతేకాకుండా వాహనాల వెనుకనుండి దుమ్ము ఒక పొగ మంచు లాగా రావడంతో వెనక వచ్చే వాహనదారులకు కూడా ఇబ్బందిగా మారింది. ఈ రహదారిపై ఇక్కుర్తి చెరువు కుంట మీద కంపచెట్లు ఏపుగా పెరగడంతో ముందు వచ్చే వాహనాలు కనబడకుండా ప్రమాదాలు జరుగుతున్నాయి. సుమారు వంద గుంతలు దానికి తోడు 20 స్పీడ్ బ్రేకర్లు ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



తారు రోడ్డు వేసి 20 ఏండ్లు అవుతుంది.

బుగ్గ నవీన్ శర్బనాపురం గ్రామ వార్డు సభ్యులు



2004లో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు బి ఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి ఈ రోడ్డు రిపేర్ చేసిన పాపా నా పోలేదు కనీసం రోడ్డుకు చుట్టుపక్కల ముండ్ల చెట్లను కూడా తొలగించలేదు. రోడ్డు వేసేందుకు కంకరపోసి వదిలేశారు .అసలే వేసవికాలం ముందు ముందు ఇంకా ఎక్కువ దుమ్ము దూళితో నిండిపోయి బట్టలు మాస్తున్నాయి. వాహనాలు పాడవుతున్నాయి.

కాలేజీకి ఆలస్యమవుతుంది

ఎదు సాయికుమార్ కాలేజీ విద్యార్థి



మా గ్రామం నుండి ఆలేరుకు పది కిలోమీటర్లు అక్కడికి వెళ్లాలంటే కేవలం 15 నిమిషాలు పడుతుంది. కానీ 45 నిమిషాలు టైం తీసుకుంటుంది. కాలేజీకి వెళ్లేసరికి బస్సు మెల్లగా పోవడంతో లేటవుతుంది.



సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ -భువనగిరి రూరల్

మండలంలోని వడ పర్తి గ్రామంలో ఎమ్మెల్యే ద్వారా మంజూరైన రూ. 20 లక్షల ఇజియస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులందరి సహకారంతో గ్రామాన్ని అంచలంచెలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొబ్బిలి మనెమ్మ రాములు యాదవ్, వార్డు సభ్యులు తుమ్మల కవిత ,పాండాల వెంకటేష్ గౌడ్, జూపల్లి మౌనిక ,ఎలిమినేటి రామకృష్ణారెడ్డి, మేడబోయిన వేణు, ఎర్ర మహేష్ ,ముడుగుల ఎల్లమ్మ, తుమ్మల సత్యలక్ష్మి ,జిన్న సురేష్, పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు జమ్మని ఇస్తారి లు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి

నవతెలంగాణ -రాజాపేట

విద్యుద్ఘాతంతో పాడి గేడె మృతిచెందిన సంఘటన మండలంలోని పాముకుంట గ్రామంలో జరిగింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. పాముకుంట గ్రామానికి చెందిన రైతు భీమ గాని భద్రయ్య పాడి గేదే మేత మేస్తున్న క్రమంలో శుక్రవారం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగిలి మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.60 వేల ఉంటుందని , తనను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు.

సాధారణ ప్రసవానికి ప్రయత్నం చేయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

గర్భిణులు సాధారణ ప్రసవానికి ప్రయత్నం చేయాలని, తద్వారా తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గర్భిణులకు, తల్లులకు సూచించారు. శుక్రవారంమోత్కూరు మండలం బుజిలాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన శుక్రవారం సభలో ఆమె పాల్గొని ఇద్దరు గర్భిణులకు శ్రీమంతం, చిన్నారికి అన్నపాసన కార్యక్రమం నిర్వహించగా, కలెక్టర్ హాజరై మాట్లాడారు. తల్లీ బిడ్డల ఆరోగ్యం కోసం అందరి సహకారం కావాలని, ముఖ్యంగా తల్లులు, గర్భిణులకు పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. సాధారణ డెలివరీకి ప్రయత్నం చేయాలన్నారు. తద్వారా ఒక మేజర్ శస్త్ర చికిత్సను తప్పించుకుంటే పుట్టిన శిశువుకి ముర్రు పాలు ఇచ్చేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పి.యాదయ్య, సిడిపిఓ జోత్స్న, సూపర్వైజర్ మంగ, అంగన్వాడీ టీచర్లు విజయ, సునీత పాల్గొన్నారు.

నిరంతరం ప్రజా సేవే వీరేశం లక్ష్యం

నవతెలంగాణ -రామన్నపేట

ఆయన మాజీ ఎమ్మెల్యే అయినప్పటికీ నియోజకవర్గంలోని ప్రజలకు వివిధ రూపాలలో సేవ చేయడం మరచిపోకుండా నిరంతరం ప్రజల్లో ఉంటూ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం తన ప్రజా సేవా తత్పరతను కొనసాగిస్తున్నారని మాజీ సర్పంచ్ పూస బాల నరసింహ అన్నారు. గురువారం మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో శుక్రవారం ఈనెల 12న నకిరేకల్ పట్టణంలో నిర్వహించే మెగా జాబ్ మేళ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి తిరిగి విద్యార్థులను, నిరుద్యోగ యువతను కలుసుకొని మెగా జాబ్ మేళా గురించి వివరించారు. ఈ మెగా జాబు మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 80 కంపెనీలతో నిర్వహించే జాబ్ మేళా లో పాల్గొంటున్నాయని ఎన్ని వేల



వరకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు 99858 58091, 7287894394, 95157 38729, 9398069412 సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పూస బాలమణి బాల నర్సయ్య, వెంకటేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతో మెరుగైన ఆరోగ్యం

నవతెలంగాణ- ఆలేరుటౌన్



రోజువారి వ్యాయామంతో శరీరానికి మెరుగైన ఆరోగ్యంతో పాటు, కండరాలపాటుత్వం ఏర్పడుతుందని జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ అన్నారు. పట్టణంలో శుక్రవారం పల్లె సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో నడపబడుచున్న ఫిట్నెస్ జిమ్ కి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాయామం తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్ , సీసా నగేష్, పర్రే రమేష్, సుబ్రహ్మణ్యం, శివ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -బొమ్మలరామారం



మండలంలోని రుస్తాపూర్ గ్రామానికి చెందిన కుందారపు వీరాచారి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మార్యాలగ్రామ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన, 1993-94 సంవత్సర పదోతరగతి విద్యార్థులు రూ.50వేల ఆర్థిక సహాయం వీరాచారి భార్య నవనీతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడిమాల మాధవరెడ్డి, పెంట చంద్రమౌళి, ముద్దం దయాకర్ రెడ్డి, కురుమిండ్ల సురేందర్ గౌడ్, దేశెట్టి సంజీవ, జాగిలాపురం బాలరాజ్, రేఖల రజిని కుమార్, మిత్రులు పాల్గొన్నారు.

13న జాతీయ రహదారి దిగ్బంధం

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 13న తలపెట్టిన మాదిగ ఉపకులాల విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి దిగ్బంధనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం పట్టణకేంద్రంలో ఎంఆర్‌పీఎస్ మండల కన్వీనర్ బోయ లింగస్వామి ఆధ్వర్యంలో సంఘం నాయకులు వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఆర్‌పీఎస్ జాతీయ ప్రధానకార్యదర్శి కోళ్ల శివమాదిగ హాజరై మాట్లాడారు. 25 సంవత్సరాలకుపైగా బీజేపీ ఎస్సీ వర్గీకరణ అంశానికి మద్దతు పలుకుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్నా నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తుందని విమర్శించారు. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు ఈ నెల 13న జాతీయ రహదారి



దిగ్బంధాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందె కార్తీక్, నల్ల చంద్రస్వామి, జంగయ్య ఎర్ర శంకర్, బోయ రామచంద్రం, సుక్క అర్జున్, ఊదరి నర్సింహా, ఆరుట్ల లింగస్వామి, బోదుల స్వామి, యాదయ్య రాజు, బిక్షం, రాజేశ్ పాల్గొన్నారు.

జీపీ వర్కర్ల పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ- వలిగొండ రూరల్

ఫిబ్రవరి 17న వలిగొండ మండలంలో చేపట్టే గ్రామ పంచాయతీ సిబ్బంది పాద యాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి తూర్కపల్లి సురేందర్ కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పాద యాత్ర పోస్టర్ ను వెల్వర్తి గ్రామ పంచాయతీ ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులు పొట్ట కొడుతుందన్నారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలుఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్ కు



స్పెషల్ స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ వర్కర్స్ మండలం నాయకులు ఎడవెల్లి ఎలమయ్య, చముడల కిష్టయ్య, స్వామి, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

చౌటుప్పల్ ఆర్టీసీ బస్టాండ్‌లో లాజిస్టిక్ పాయింట్ ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ టీఎస్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన లాజిస్టిక్ పాయింట్‌ను శుక్రవారం నార్కట్‌పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. లాజిస్టిక్ పాయింట్‌ను ఏజెంట్ ద్వారా నడిపించనున్నట్లు తెలిపారు. టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా క్విక్ డెలివరీ 99 ప్లాన్ గురించి వివరించారు. ఉదయం 12 గంటలలోపు బుక్ అయిన పార్శిల్‌ను(కిలో లోపు) అదేరోజు రాత్రి 9 గంటలలోపు తెలంగాణలోని 99 కౌంటర్లకు డెలివరీ చేసే సౌకర్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని అన్ని బస్టాండ్ ఏజెంట్ల ద్వారా బుకింగ్ చేసుకొని డెలివరీ చేసుకునే అవకాశం ఉందన్నారు. వేగంగా, భద్రంగా, చేరువగా మీ పార్శిల్



పంపుకొని ఆర్టీసీని ఆదరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఈ కె.శ్యామ్‌కుమార్, డీఎంఈ పి.యాదయ్య, ఏజెంట్ నందగిరి శివశంకర్, బి.రామచంద్రం, ఎమ్‌డి.ఫిరోజ్, రసూల్ పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం తనిఖీ

నవతెలంగాణ -భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని డిప్యూటీ సీఈఓ బి శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంపు నిర్వహణ క్యాంపు పనితీరును పరిశీలించారు. అందత్వ నివారణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ కాంచన, పర్యవేక్షకుడు నవీన్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, ఉమా, శోభ, ఆశ కార్యకర్తలు జ్యోతి,పద్మ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

గొలనుకొండలో ఇంటింటికి సీపీఐ(ఎం)

నవతెలంగాణ- ఆలేరు రూరల్



ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ శుక్రవారం ఇంటింటి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి సంగి రాజు, మాజీ మండల కమిటీ సభ్యులు మధ్యపోయిన ఉప్పలయ్య, పార్టీ నాయకులు చంద్రయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - భువనగిరి

మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో భువనగిరి మున్సిపల్‌కు టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వారా రూ.17 కోట్ల 50 లక్షలు మంజూరు చేయించిన సందర్భంగా శుక్రవారం స్థానిక జగ్జీవన్ రావ్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చిత్రపటాలకు బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య , మార్కెట్ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి , బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎ.వి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు .

గుర్వయ్య వర్థంతి సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

హత్య చేసినంత మాత్రాన మండలంలో ప్రజా పోరాటాలు ఆపలేరని, ఆయన పట్టిన ఎర్రజెండా పక్షాన నిలబడి ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి రణపంగ కృష్ణ కోరారు.నేడు పార్టీ ఆధ్వర్యంలో గురవయ్య వర్థంతిసభను మండలకేంద్రంతో పాటు అన్ని శాఖలలో వర్థంతి సభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-పాలకవీడు

గ్రామాల్లో మౌలికవసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, బొత్తలపాలెం సర్పంచ్ భోగాల వీరారెడ్డి స్పష్టం చేశారు.20 లక్షల రూపాయల ఎన్‌ఆర్‌జీస్ నిధులతో చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణానికి, గ్రామంలో పాలకవర్గం ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అందె వెంకటయ్య, సీపీఐ(ఎం)మండల కార్యదర్శి అనంత ప్రకాష్,కార్యదర్శి బాబు, వార్డు సభ్యులు పెద్దవెంకటరెడ్డి, సన్నిధి చిన్నమట్టయ్య, అందె వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రామినేని వెంకయ్య, అందె కనకయ్య లక్ష్మీనారాయణ, కోటేశ్వరరావు, కదిర సైదిరెడ్డి, మసిముక్కు గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగుకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలి

నవతెలంగాణ -రామన్నపేట

దేశంలో ఎక్కడ లేకుండా వ్యవసాయానికి 24 గంటలు ఇస్తున్నామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ యాసంగి పంటకు కరెంటు కోతలు లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ ఏడి చాడ నరేష్ కుమార్ రెడ్డి, ఏఈ నరసింహలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యాసంగి పంటలకు కరెంటు కోతలతో తీవ్ర ఇబ్బందుల పడుతున్నారని, నీరు సకకాలంలో అందనిచో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామన్నపేట మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందడి శ్రీనివాస్ రెడ్డి, నల్లా వెంకట్ రెడ్డి, మిర్యాల మల్లేష్, అంజి, కరీం, యం.డి జానీ మౌలాలి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ దిమ్మె నిర్మాణానికి శంకుస్థాపన

ఆలేరురూరల్: ఆలేరు మండలం రాఘవాపురం గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ దిమ్మెకి గ్రామ సర్పంచ్ బక్కరాంప్రసాద్ ,మాజీ ఎంపీపీ ఆరే స్వరూప శుక్రవారం శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు చేపట్టారు .ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం నాయకులు పరిదే సంతోష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కరిక మల్లేష్, యువజన విభాగం సెక్రటరీ జనరల్ మల్లేష్ ,వార్డు సభ్యులు నరేష్ , కో ఆప్షన్ మెంబర్ రవీందర్‌రెడ్డి,నాయకులు పాండు, బాలరాజు,రాంరెడ్డి ,పాండు,శ్రీశైలం,కుమార్,నర్సింలు, రాజు,ప్రదీప్,తరుణ్ పాల్గొన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీలు

సూర్యాపేట : ఈ నెల 12 న అండర్ -15 ఉమ్మడి నల్గొండ జిల్లాస్థాయి చెస్‌పోటీలను పట్టణంలోని జనగాం ఎక్స్‌రోడ్‌లో గల టీటీడీ కల్యాణమండపంలో నిర్వహిస్తున్నట్టు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, కార్యదర్శి ఎల్.సంతోష్‌కుమార్ లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో పోటీలను సాయిదీప్తి నర్సింగ్ హోం వారి సహకారంతో నిర్వహించనున్నామని పేర్కొన్నారు.15 ఏండ్లలోపు కలిగిన బాలబాలికలు తమ పేర్లను ఆదివారం ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు కప్ తో పాటు మెడల్స్ అందజేయ బడతాయని పేర్కొన్నారు. ఇతర వివరాక కోసం ఎల్.సతీష్‌కుమార్ ఫోన్ 8555008996, 9394753343లో సంప్రదించాలని వారు కోరారు.

శ్రీ సంతోషిమాత దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు

సూర్యాపేట :పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఈనెల 16 గురువారం నుండి 19 ఆదివారం వరకు త్రయహ్నిక దీక్షగా మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని శ్రీ సంతోషిమాత దేవాలయ ప్రధానకార్యదర్శి బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ అన్నారు.శుక్రవారం స్థానిక దేవాలయ ఆధ్యాత్మిక గ్రంథాలయంలో మహా శివరాత్రి వేడుకలకు సంబంధించిన కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈ పూజలతో పాటు ఈనెల 18న మహా శివరాత్రి ఉదయం6గంటల నుండి మరసటి రోజు 19 ఆదివారం ఉదయం 6 గంటల వరకు సూర్యాపేటకు చెందిన వివిధ భక్త మండలులతో ఓం నమం శివాయ పారాయణం ఏకహం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకొని తరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కోశాధికారి పాలవరపు రామ్మూర్తి, అన్నదాన నిర్వాహకులు కొత్తా మల్లికార్జున్, దేవరశెట్టి సోమయ్య, బ్రాహ్మండ్లపల్లి దేవిదత్తు, కమిటీ సభ్యులు పబ్బాప్రకాష్, సోమా శ్రీశైలం, నామిరెడ్డి పాపిరెడ్డి,బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, నూకా రవిశంకర్, మహంకాళి ఉపేందర్, గాయం శ్రీదేవి, కంచర్ల లీల, దేవరశెట్టి శ్రీకాంత్, దేవాల మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

నవతెలంగాణ-తుంగతుర్తి



తెలంగాణ జాతిపిత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గానికి 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేసిన శుభ సందర్భంగా ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న వంద పడకల ఆస్పత్రి కల నెరవేరనున్నదన్నారు.హామీల అమలు చేసేది బీఆర్‌ఎస్ మాత్రమేనని,అది సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు.

పీఏసీఎస్ వైస్ చైర్మెన్‌గా ముత్యాలు

నవతెలంగాణ -తుర్కపల్లి

పీఏసీఎస్ వైస్ చైర్మెన్ ఎన్నిక శుక్రవారం ఎలక్షన్ ఆఫీసర్ కె వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కొండాపూర్ గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ కొండ్ర ముత్యాలను వైస్ చైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మెన్ ధనావత్ బిక్కు నాయక్, పీఏసీఎస్‌చైర్మెన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్ సర్పంచ్ పోగుల ఆంజనేయులు, పిఏసిఎస్ డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ బోరెడ్డి రామిరెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చంద్రం, మండల కోఆప్షన్ సభ్యుడు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి 10శాతం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం



సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు అన్నారు. మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో ఇప్పటికి సుమారు 4000 కోట్లు ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిపులు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అఖిల్, గణేష్,దినేష్,అజయ్,వినోద్,రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

నవతెలంగాణ -ఆలేరు రూరల్

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను ఎండగట్టాలని మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో బస్టాండ్ సమీపంలో ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు దూసరి రాఘవేందర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కొన్ని కోట్లు అప్పు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కింది అన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన యువకులు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్, జిల్లా ఇన్చార్జి నందకుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్ ,రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ ,సుధ గాని హరి శంకర్ గౌడ్ ,అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి భాస్కర్. తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో ఈనెల 25వ తేదీన పెరికభవన్‌లో జరిగే మెగా జాబ్‌మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, బీఆర్‌ఎస్ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు నివాసంలో మెగా జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టర్‌ను బీఆర్‌ఎస్ నాయకులు ఆవిష్కరించి మాట్లాడారు.ఈనెల 25వ తేదీన పెరిక భవన్‌లో 72 కంపెనీలతో 10 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని మొదటి విడతగా నాలుగువేల మందికి ఈ అవకాశం కల్పిస్తున్నామన్నారు.ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మెన్ పాండురంగారావు, చిలుకూరు జెడ్పీటీసీ నాగేంద్రబాబు, బీఆర్‌ఎస్ నాయకులు ప్రగతి నాగేశ్వరరావు, తీపిరిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్ చైర్మెన్ జానయ్యయాదవ్ పూజలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని చీదెళ్ళ గ్రామంలో కొనసాగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలను డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మెన్ మోదుగు నర్సిరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు గుర్రం అమృతరెడ్డి, ఆవుల అంజయ్యయాదవ్, కీర్తి వెంకట్రావు, చింత రాంబాబు, సొంటి శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి కూలీలను తరలిస్తున్న ఆటో యజమానులు

పట్టించుకోని పోలీసు అధికారులు

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండలానికి చెందిన పలువురు ఆటో యజమానులు పరిమితికి మించి ప్రయాణికులను,కూలీలను తరలిస్తున్నారు.కానీ సంబంధిత అధికారులు మాత్రం మొద్దనిద్రను వీడడం లేదు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆరుగురి కంటే ఎక్కువ ప్రయాణికులను తీసుకెళ్లొద్దని ఆదేశాలున్నప్పటికీ ఆ ఆదేశాలను తుంగలో తొక్కి ఆటో యజమానులు తమ ఇష్టానుసారంగా అధికారుల అండతో పరిమితికి మించి తరలిస్తున్నారు.దీంతో పలుమార్లు ప్రమాదాలు జరిగి గాయాలవ్వడంతో పాటు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి.అయినా వారిపై చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు విఫలమవుతూనే ఉన్నారన్న విమర్శలు వివనస్తున్నాయి.ఆటోలకు ఫిట్‌నెస్, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలు లేకుండా అధికారులు తనిఖీలు చేయక పోవడం మూలంగా తమ ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నారని పలువులు ప్రజలు తెలిపారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంపిక చేసుకుని ప్రగతిపథంలో కొనసాగాలని వెంపటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ అన్నారు.శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ మేరకు ప్రతిఒక్కరూ కష్టపడి చదవాలని సూచించారు.ఈ మేరకు కలెక్టర్‌గా సిరిభావన, విద్యాశాఖ అధికారిగా బానోతుఅఖిల్, మండల విద్యాశాఖ అధికారిగా సాయిలోకేష్, ప్రధానోపాధ్యాయురాలుగా వేముల మనస్ర, చైర్మెన్‌గా పుల్లూరి కౌశిక్, గ్రామసర్పంచ్‌గా కీర్తన, తహసీల్దార్‌గా దివ్యశ్రీ, విద్యాశాఖ మంత్రిగా వరుణ్‌కుమార్, ఎంపీపీగా ఆరాధ్య,ఎంపీడీఓగా అశ్రుత, ఎమ్మెల్యేగా రిషి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా చక్కటి వేషధారణతో విద్యార్థులకు విద్యాబోధన చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, ఎల్లయ్య జ్యోతి, రవీందర్, ఆంజనేయులు, రమాదేవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి దిగ్బంధాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈనెల 13న హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బోర్ర బిక్షపతి మాదిగ, ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగలు పిలుపునిచ్చారు.శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాగంటి రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ విహెచ్పిఎస్ జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు కర్ల విజయరావు, ఎంఎస్పి జిల్లా నాయకులు పుల్లూరి ఏసోబు,వడ్డేపల్లి రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పిడమర్తి వెంకట్రావు,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పిడమర్తి చిన్న వెంకట్రావు, కలకొండ గురు ప్రసాద్, పోలంపల్లి నరేష్,ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు సోమపంగు నరేష్, ఏపూరి సత్యరాజు, తోళ్ళ రామారావు, బచ్చాలకూరి వెంకన్న, ఏపూరి క్రాంతికుమార్, ఎమ్మార్పీఎస్ చిమిర్యాల గ్రామ శాఖ అధ్యక్షులు కొండా సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత టెస్ట్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని 45 వ వార్డు విద్యానగర్ లోని గండూరి జానకమ్మ ఉచిత వాటర్ ప్లాంట్ వద్ద అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ వారి సహకారంతో ఉచిత షుగర్, కొలెస్టరాల్ టెస్ట్‌లను ఆదివారం ఉదయం 7 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎంతగానో ప్రజాధరణ పొందిన ఉచిత షుగర్, కొలెస్టరాల్ పరిక్షలను విద్యానగర్ ప్రజల కోసం 45 వ వార్డులో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆదివారం ఉద్యోగులు, వ్యాపారులకు అనుకూలంగా ఉంటుందన్నారు.

ప్రజలు చేసిన ఉద్యమాలు కేసీఆర్ కుటుంబానికి వర్తిస్తున్నాయి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

తెలంగాణ ప్రజలు రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాల ఫలితాలను కేసీఆర్ కుటుంబానికి మాత్రమే చెందుతున్నాయని రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల పరిధిలో మిడతనపల్లి గ్రామంలో ప్రజా గోస బీజేపీ భరోసా పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈసందర్భంగా గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి బీజేపీ జెండాను ఆవిష్కరించారు.అంతకుముందు నెమ్మికల్ రెండు మైసమ్మ ఆలయంలో వెంకటేశ్వర్‌రావు ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పందిరి రామిరెడ్డి, సంద్యాల సైదులు,మన్మథ రెడ్డి, దండా వెంకటరెడ్డి, అబీదు, వీరేందర్, గంగయ్య,మమతా రెడ్డి, లింగరాజు,బెల్లంకొండ పర్వతాలు,హేమ చందర్,మాధవరెడ్డి,నగేష్,తదితరులు పాల్గొన్నారు.

బహుజన పొలిటికల్ సెంటర్ ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన్‌కేంద్రంలో నేడు జరిగే బహుజన పొలిటికల్ సెంటర్ ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు బానోతు బాబునాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఈ ఆవిర్భావ సదస్సుకు బహుజన కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కే.పర్వతాలు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రధానవక్త ప్రొఫెసర్ కాశీం, అనేకమంది వక్తలు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నట్టు పేర్కొన్నారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

నవతెలంగాణ-వేములపల్లి



పేద విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని రావులపెంట ప్రభుత్వఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల కోసమే కస్తూరి ఫౌండషన్ పనిచేస్తుందన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి గ్రేడ్లు సంపాదించలన్నారు. భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదిగి మా ఫౌండేషన్ ను స్ఫూర్తిగా తీసుకొని చదివిన పాఠశాలలకు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు మహేష్, నవీన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు యం.మంగళ, అయాజ్ అలి, ఉపాధ్యాయులు మాలి జగన్మోహన్, వినోద్ కుమార్, అమరేందర్ రెడ్డి, శ్రీధర్ కుమార్, మైనం కృష్ణయ్య, నల్ల మేకల వెంకయ్య ,సత్యనారాయణ, భాస్కర్ రెడ్డి ,కోటేష్, రజనీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జాన్స్‌లో స్వపరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ శాఖ మంత్రులుగా, కలెక్టర్‌గా, వివిధ శాఖల అధికారులుగా, ఉపాధ్యాయులుగా చక్కని పాత్రను పోషించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిలో అదే విదంగా వివిధ రంగాల్లో గల బాధ్యతలను ప్రత్యక్షంగా నిర్వహించడం వల్ల వారిలో గల సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికి తీయవచ్చన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, వరప్రసాద్, మల్లికార్జున్, నాగలక్ష్మి, పరమేశ్వరి, ఫణి, రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, ఝాన్సీ, లక్ష్మి, వెంకటరెడ్డి, ప్రవీణ్ కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ భారతి చైల్డ్ కేర్ ఇన్స్టూష్యన్ సందర్శన

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండల కేంద్రంలోని గ్రామ భారతి చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్‌ను తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు వై .బృదాధర్‌రావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సీసీఐ, పిల్లల సంబంధించిన అన్ని రిజిస్టర్స్, అక్కడున్న సదుపాయాలను పరిశీలించారు. ప్రత్యేకంగా పిల్లలని అడిగి వారికి అందిస్తున్న విద్య, వైద్య సదుపాయాలు, మెనూ వివరాలు తెలుసుకున్నారు. హాస్టల్ హోమ్ విధి నిర్వహణ గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. చైల్డ్ కేర్‌లోని పిల్లల పట్ల అశ్రద్ధ వహించరాదని, ఏ సమస్య వచ్చినా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి త్వరితగా పరిష్కరించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మెన్ చింత కృష్ణ, సభ్యులు ఈద భాస్కర్, లక్ష్మీ కిరణ్, కొండ వెంకన్న, బాలల పరిరక్షణ విభాగం నుండి ఆర్ .తేజస్వి, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఐసి సోషల్ వర్కర్ రాము, ఈశ్వర్ ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ, యశోద, గ్రామ భారతి ఇంచార్జ్ మోహన్‌రావు,జగత్ రెడ్డి, సిబ్బంది తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

దర్శనానికి తరలిన గిరిజనులు

నవతెలంగాణ-చందంపేట

చందంపేట మండలంలోని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేటందుకు పూజారి వాంకునావత్ వస్య నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం తేల్దేవరపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం గిరిజలంతా ఆనవాయితీగా జరుపుకునే పండుగ సందర్భంగా గిరిజనులు తెల్దేవరపల్లి గ్రామం నుండి తిరుమల తిరుపతి శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు తరలివెళ్లారు ఐదు రోజులపాటు గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మోతిలాల్, డాక్య, శ్రీరామ్, చెన్న, సీతారామకేశ్వరి, బాలు, శ్రీను, చిన్న, రవి, ఫుల్ సింగ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ మంగమ్మ రమేష్

నవతెలంగాణ-చందంపేట



చందంపేట మండలంలోని కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని సర్పంచ్ కేతావత్ మంగమ్మ రమేష్ అన్నారు. శుక్రవారం హాంక్య తండా గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని డాక్టర్ చందులాల్ నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి చూపు సమస్య ఉన్నవారు ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శర్బనాపురంలో గ్రామసభ

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ సిరిగిరి అనిత విద్యాసాగర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వీధిలైట్ల సమస్య పారిశుద్ధ సమస్య నీటి సమస్య ప్రజలను అడిగి తెలుసుకున్నారు ..ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్, పంచాయతీ కార్యదర్శి కనకరాజు, వార్డు సభ్యులు బుగ్గ నవీన్, సుధగాని నరేందర్ ,మద్దెల భాగ్యలక్ష్మి ,సుదగాని సువర్ణ ,విజయ్ ఆశా వర్కర్ సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత ,గ్రామ పెద్దలు సత్య రాజయ్య, రాజు, నర్సింలు ,సారయ్య, సురేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

- చీఫ్ జస్టిస్ గుండా చంద్రయ్య

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

సమాచార హక్కు చట్టంపై పనిచేసే కార్యకర్తలు చట్టంపై అవగాహన చేసుకుని సామాన్యులకు బోధించే స్థాయికి ఎదిగినప్పుడు సమాజంలో అవినీతిని కొంత మేరకు నిరోధించవచ్చు అని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మెన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్ట్ చీఫ్ జస్టిస్ గుండా చంద్రయ్య అన్నారు. కనగల్లు మండలం బండమీది గూడెం తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆ సమితి రాష్ట్ర కన్వీనర్ బండ మీద అంజయ్య అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమాశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. సమాచార పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చే సంవత్సరానికి తెలంగాణలోని గ్రామ గ్రామాన మొత్తం 12769 గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేసి 15000 మందితో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యం వెంకటేశ్వర్లు ఐదు తీర్మానాలను ఈరోజు ప్రవేశపెట్టి ఈ క్రింది విధంగా ఆమోదింప చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా కవి గాయకుడు అంబటి వెంకన్న, ఎమ్మార్వో



శ్రీనివాస్ రావు కనగల్ మండల సిఐ అశోక్ రెడ్డి, ఎస్సై నగేష్, ఏఎస్సై యాదగిరి, జాతీయ కోఆర్డినేటర్ గాదం ఉత్తరయ్య, ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ వర ప్రసాద్, రాష్ట్ర మహిళా కోఆర్డినేటర్ కన్నబోయిన ఉషారాణి, రాష్ట్ర కోకన్వీనర్ చేపూరి సతీష్ కుమార్, నల్లగొండ జిల్లా కన్వీనర్ కత్తి భాస్కర్ రెడ్డి, మహిళా కన్వీనర్ చింతపల్లి సదాలక్ష్మి జిల్లా మహిళా విభాగం కోఆర్డినేటర్ దుబ్బ కొండమ్మ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ బచ్చుగొని దేవేందర్, కనగల్ మండల అధ్యక్షుడు మారేపల్లి శ్రీకాంత్, గుర్రంపోడ్ మండల కన్వీనర్ పుట్టపాక కోటేష్ కట్ట శ్రీనివాస్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని పాములపహాడ్ గ్రామానికి చెందిన బంటు నాగమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబపోషణ కూడ గడవలేని స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న సర్పంచ్ లక్ష్మీ నరేందర్‌రెడ్డి శుక్రవారం ఒక నెలకు సరిపోను బియ్యం, వంట సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులు, మాజీ సర్పంచ్ చింతచర్ల జానయ్య, వార్డ్ మెంబెర్స్ అల్గునూరి ఈదయ్య, బంటు సైదులు, బీఆర్‌ఎస్వీ గ్రామ అధ్యక్షుడు వేముల సందీప్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఎర్పుల మధుసూదన్, మామిడి సైదులు, దొమ్మటి శ్రీరాములు, పున్నయ్య, దొంతగాని సతీష్, చింతకాయలు మధు, ఎల్లుట్ల గురవయ్య, నాగచారి, దయాకర్, చిట్టీ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం స్థాయి క్రికెట్ పోటీలు

నవతెలంగాణ-డిండి

డిండి మండలం తవకలాపురం గ్రామంలో ఫిబ్రవరి 16 నుండి దేవరకొండ నియోజకవర్గం స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆర్గనైజర్ కే. విద్యాసాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ ప్రథమ బహుమతి విజేతకు 30,016రూపాయలు ద్వితీయ బహుమతి 12,016 రూపాయలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులు 1200 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట వరకు తమ టీంను రిజిస్టర్ చేయించుకోవాలని తెలిపారు. 15 సాయంత్రం డ్రా తీయబడుతుందని, ఈ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులు ఎవరి కిట్లు వాళ్లే తెచ్చుకోవాలని సూచించారు.

ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చందంపేట



నేరేడు గొమ్ము మండలంలోని వైజాక్ కాలనీ పర్యాటక ప్రాంతంగా గుర్తించి ఏ కో టూరిజం అభివృద్ధి చేయాలని అసెంబ్లీలో మాట్లాడిన సందర్భంగా శుక్రవారం వైజాక్ కాలనీ ప్రజలు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దూడ బావోజి మాట్లాడుతూ... నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్ వైజాక్ కాలనీ వద్ద ప్రభుత్వం ఎకో టూరిజంను, వైజాక్ కాలనీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరలున్నారు.

బీఆర్‌ఎస్ సీనియర్ కార్యకర్త మృతి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం మేటి చందాపురం గ్రామానికి బీఆర్‌ఎస్ సీనియర్ కార్యకర్త సంద సైదులు శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నామాపురం ఎంపీటీసీ ఊరి పక్క సరిత నగేష్ వారి స్వగ్రామానికి వెళ్లి సైదులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఖర్చుల నిమిత్తం సైదులు కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి, వారి కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వ సహకారం అందేటట్టు చొరవ తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లపంగి బిక్షం, ఊరిపక్క ముత్తయ్య, లెంకలపల్లి స్వామి, గ్యార రమణ, ఊరిపక్క వెంకటయ్య లపంగి దశరథ, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ నుండి కాటేపల్లి వరకు బీటీ రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండల పరిధిలోని పులిగిల్ల గ్రామం నుండి వలిగొండ వరకు అధ్వానంగా మారిన బీటీ రోడ్డును ఎంపీపీ నూతి రమేశ్‌రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలిగొండ నుండి కాటేపల్లి వరకు రోడ్డు మరమ్మతులు పది రోజుల్లో చేపట్టాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, తుమ్మల యుగంధర్ రెడ్డి, గరిషే రవి, పల్సం సతీష్ గౌడ్, కాసుల వెంకన్న, పల్లెర్ల సుధాకర్, కొండూరు సాయి, భాస్కర్, మైసొల్ల ప్రవీణ్, నారి శ్రీకాంత్, పాండు తదితరులు పాల్గొన్నారు.



'హమర ప్రసాద్‌పై పీడీ యాక్ట్ కేసు పెట్టాలి'

నవతెలంగాణ-దేవరకొండ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ని కాల్చి చంపుతా అంటూ సమాజంలోని ప్రజలందరిని అవమానపరిచిన, ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన హమర ప్రసాద్‌పై పీడి యాక్ట్ కేసు, దేశద్రోహం కేసు పెట్టి సమాజంలో తిరగకుండా చేసి చట్టపరంగా శిక్షించాలని ఆలిండియా సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు బిక్షపతి, ఉపాధ్యక్షుడు ఏకుల సురేష్ కోరారు. శుక్రవారం పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి పై ఇలాంటి మాటలు మాట్లాడడం దేశద్రోహమే అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీ.వెంకటయ్య, సైదులు, ప్రవీణ్, గోపాల్, లక్ష్మీనారాయణ, ఏ కుల అంబేద్కర్, పీ.అనిల్‌కుమార్, యాదగిరి, రవికాంత్, మల్లేష్, గోవర్ధన్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని నయనగర్‌లోని బాప్టిస్ట్ చర్చిలో జిల్లా తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ సాంగ్ పాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ వి.యేసయ్య ఆధ్వర్యంలో టర్కీ సిరియా దేశాల్లో భూకంపంలో క్షతగాత్రులైన ప్రజలకు శుక్రవారం నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టర్కీ సిరియా దేశాల్లో భయంకరమైన భూకంపం ద్వారా అనేక వేల మంది మృత్యువాత పడ్డారు ఎంతోమంది క్షతగాత్రులయ్యారన్నారు.ఇలాంటి వారి ఆదరణ, ఓదారుప కోసం కోదాడ బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేకమైన ప్రార్థనలు జరిపించామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ క్రిస్టియన్ మైనారిటీ ఆప్షన్స్ సభ్యురాలు వంటపాక జానకి ఏసయ్య,మోజెస్, శార, సుజాత,రాణి, జ్యోతి, అరుణ, మౌనిక, రాంబాబు, కృష్ణవేణి, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

నేడు ధనియకుల గురవయ్య 24వ వర్ధంతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సీపీఐ(ఎం) తుంగతుర్తి, సూర్యాపేట డివిజన్ సీపీఐ(ఎం) కార్యదర్శిగా కొనసాగిన కామ్రేడ్ ధనియాకుల గురవయ్య 24వ వర్ధంతి నేడు. చిన్నతనం నుండే ఎర్రజెండా పక్షాన అనేకమైన పోరాటాలు నిర్వహించి పాలేరులసంఘం ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని అనేకమైన ఉద్యమాలు నిర్వహించి రైతుల పక్షాన వ్యవసాయ కూలీల దళితులకు ఇండ్లు ఇంటి స్థలాల సమస్యలపై కూలీలకు గిట్టుబాటు ధర రైతులకు పండించిన పంట మద్దతు ధర ఇవ్వాలని అనేకమైన పోరాటాలను నిర్వహిస్తున్న తరుణంలో ఆ పోరాటాలకు తట్టుకోలేక కాంగ్రెస్ గుండాలు 1999 ఫిబ్రవరి 11న సూర్యాపేట పట్టణం నుండి వస్తున్న గురవయ్యను దారి కాచి వేట కొడవళ్ళతో అతి కిరాతకంగా నరికి హత్య చేశారు.



ఇద్దరు రాజకీయ కురువృద్ధుల మరణంతో మనస్తాపానికి గురయ్యా

• ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని ఇద్దరు రాజకీయ కురువృద్ధుల మరణం మనస్తామానికి గురిచేసిందని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ షేక్ ఖరీంసాహెబ్,యర్రవరం ఎంపీటీసీ గుగులోతు రాజు నాయక్‌లు ఇటీవల ఆనారోగ్యానికి గురై మృతి చెందడంతో వారి దశదిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.వారి కుటుంబసభ్యులను ఆమె పరామర్శించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు శెట్టి సురేష్‌నాయుడు, బానోతు అంబేద్కర్, బానోతు నందాలాల్, గుగులోతు చంద్యా, ఉపసర్పంచ్ హుస్సేన్,బి.రవినాయక్, శ్రీకాంత్,రాజీవ్‌గాంధీ, షావలి, ఖరీం, ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

వేపలసింగారం గ్రామపంచాయతీని సందర్శించిన డీఎల్‌పీఓ, యంపీఓ

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలంలోని వేపలసింగారం గ్రామపంచాయతీని శుక్రవరం డ్రైడే సందర్భంగా డివిజనల్ పంచాయతీ అధికారి, మండల పంచాయతీ అధికారి గ్రామ పంచాయతిని సందర్శించి తనీఖీ నిర్వహించారు.ప్రతి రోజు ఉదయం 7 గంటలకు విధులకు హాజరై శానిటేషన్ పనులను విసృత్తంగా చేపిట్టి డైలీ శానిటేషన్ రిపోర్టును మొబైల్‌ఆప్‌లో నమోదు చేయాలని సూచించారు.ప్రతిరోజు ట్రాక్టర్ ద్వారా చెత్తను సెగ్రిగేషన్ షెడ్డుకు తరలించి చెత్తను వేరు చేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.రోడ్లపై చెత్తకర్రలు, బండలు లేకుండా చూడాలని హరితహారంలో నాటిన మొక్కలు 100శాతం బతికేలా చర్యలు చేపట్టాలన్నారు.వాటర్‌ట్యాంక్‌లను ప్రతినెల 01,11,24 తేదీలలో క్లీనింగ్ చేసి రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.గ్రామపంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని గ్రామపంచాయతీ ద్వారా జారీ చేయబడు ధృవీకరణ పత్రాలను వెంటనే జారీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ మౌలానా, సర్పంచ్ అన్నెం శిరీష, పంచాయతీ కార్యదర్శి నాగమణి, జూనియర్ అసిస్టెంట్ ముస్తాఫా, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



పప్పు దినుసుల సాగుతో పోషకాహార భద్రత

నవతెలంగాణ-గరిడేపల్లి

పప్పు దినుసుల సాగును ప్రోత్సహించడం ద్వారా పోషకాహార భద్రతను సాధించవచ్చని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త బి.లవకుమార్ అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ పప్పు దినుసుల దినోత్సవ వేడుకల సందర్భంగా వ్యవసాయ డిగ్రీ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. దేశంలో పప్పు దాన్యాల సాగు విస్తరణ కొరకు చేపట్టిన కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు.పప్పు దినుసులలో 25 శాతం వరకు మాంసకృత్తులు ఉంటాయన్నారు. వీటితో పాటు పొటాషియం, ఫాస్పరస్,ఐరన్, మెగ్నీషియం, జింక్, ఫోలేట్, తయోమిన్,నియాసిన్‌లు ఉంటాయన్నారు.మనం తినే ఆహారంలో పప్పు దినుసులు తప్పనిసరిగా చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ పెరగకుండా ఉండడానికి, గుండె జబ్బులు రాకుండా, క్యాన్సర్ బారిన పడకుండా శరీర సమతుల్యతను పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో లయోలా కళాశాల విద్యార్థినులు మహేశ్వరి, సౌమ్య, ప్రవల్లిక, శరణ్య, శాస్త్రవేత్తలు ఏ కిరణ్, సిహెచ్ నరేష్, డా మాధురి, డి ఆదర్శ్ లతో పాటు 54 మంది విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలివ్వాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అర్హులైన పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపెల్లి సైదులు డిమాండ్ చేశారు.శుక్రవారం మండలపరిధిలోని మాచారం గ్రామంలో ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.9ఏండ్లుగా జిల్లావ్యాప్తంగా వేలాదిమంది పేద ప్రజలు ఇండ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.అయినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు.అనేక గ్రామాలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టింది కానీ నేటికీ లబ్దిదారులను గుర్తించి ఇండ్లు మంజూరు చేయలేదన్నారు.పేదలకు 120 గజాల ఇంటిస్థలాన్ని కేటాయించి ప్రభుత్వం రూ.5 లక్షలు కేటాయించి పేదలకు పక్కా ఇండ్లు కట్టించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.మండలవ్యాప్తంగా అనేక గ్రామాలలో గతంలో పనిచేసిన నాలుగు వారాల ఉపాధి బిల్లులు రాక వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.వెంటనే పెండింగ్‌లో ఉన్న ఉపాధికూలీల వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను, జిల్లా కమిటీ



సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

• టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి పిలుపునిచ్చారు.హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా శుక్రవారం సూర్యాపేట మండలంలోని టేకుమట్ల గ్రామంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పాదయాత్ర ప్రారంభించారు.ఈ పాదయాత్ర రాయినిగూడెం గ్రామం నుండి కేటీ అన్నారం గ్రామానికి చేరుకుంది.ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుండా కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముగాస్తుందన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాయలగారడి చేస్తూ పూటకో మాట చెబుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, రూ.లక్షల కోట్లు వెనకేసుకుంటున్నారని ఆరోపించారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు.కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వ్యవరి స్తున్న తీరును ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకే రాహుల్‌గాంధీ పాదయాత్ర సందేశాన్ని సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి తీసుకువెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పటేల్ లావణ్య,కాంగ్రెస్ జిల్లా నాయకులు, సూర్యాపేట పీఏసీఎస్ డైరెక్టర్ గట్టు శ్రీనివాస్, మాజీ వైస్‌ఎంపీపీ గట్టు జ్యోతి, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ముదిరెడ్డి రమణారెడ్డి, రాయినిగూడెం 11వ వార్డుకౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని వీరమల్లుయాదవ్, టేకుమట్ల ఎంపీటీసీ చింత అలివేలు కేశాలు, నాయకులు ధరావత్ వెంకన్ననాయక్, పాలవరపు వేణు, షఫీఉల్లా, నామ ప్రవీణ్, స్వామినాయుడు, ఫరూక్, వెలుగువెంకన్న, పిల్లల రమేష్‌నాయుడు, నాయకులు నంద్యాల మహేష్‌రెడ్డి, ఎల్గూరి సిద్ధు, యాదగిరిరెడ్డి, కొండ నాగబాబు, మంత్రి వీరయ్య, కొమ్ము చంద్రశేఖర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం





నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తొండ, మామిడాల రైతువేదికలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట పిలక దశ నుండి చిరు పొట్ట దశలో ఉందన్నారు. ఈ దశలో అగ్గి తెగులు,మొగిపురుగు ఆశించే అవకాశం ఉందన్నారు.ఈ అగ్గితెగులుతో నత్రజని అధిక మోతాదులో వాడడం, రాత్రి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీస్ సెల్సియస్ కన్నా తగ్గినప్పుడు,గాలిలో తేమశాతం 90 శాతం కన్నా ఎక్కువ ఉన్నప్పుడు, పొలంలో, పొలం గట్ల పైన గడ్డిజాతి కలుపు మొక్కలు ఉండడం వంటి అంశాలు అగ్గి తెగులు వ్యాప్తి చెందడానికి దోహదం చేస్తాయని తెలిపారు.ఈ అగ్గితెగులు పైరుపై మొదట గుర్తించగానే ట్రైసైక్లజోల్ 0.6 గ్రాములు లేదా ఐసోప్రోథయోలేన్ 1.5 మీ. లీ లేదా కాసుగామైసిన్ 2.5 మీ.లీ లీటరు నీటికి కలుపుకొని పరిస్థితులను బట్టి 10-15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలని సూచించారు.మొగిపురుగు నివారణకు కార్టఫ్ హైడ్రోక్లోరైడ్ 50s.p2 గ్రాములు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలన్నారు.అనంతరం రైతుబంధు సమితి క్యాలెండర్లను ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత సురేందర్, రైతుబంధు సమితి మండలకోఆర్డినేటర్ మూల అశోక్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు ఫత్తేపురం సరిత ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్లు గోపాల్ రెడ్డి, ఐల ఉపేందర్, కన్నబోయినసోమల్లు, కారుపోతుల నర్సయ్య, సంకెపల్లి నరోత్తంరెడ్డి, జంపాల కనకయ్య, సర్పంచులు నెమరుగొమ్ముల శాతవాహనరావు,బెడిద కర్నాకర్, వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకట్‌రెడ్డి, శ్రీను, రైతులు వెంకటేశ్వర్లు,రూప్లా, నాగమల్లు, సోమయ్య పాల్గొన్నారు.